

APTEL/26/A2902

గ్లోబల్ వార్త


తెలుగు దినపత్రిక



సంపుటి : 01 | సంచిక : 68 | 29 - 10 - 2026 | గురువారం | పేజీలు : 8 | వెల : 09 /-

Published In Srikakulam , Vijayanagaram , Vishakapatnam, Araku , Anakapalli , Kakinada , Narasapuram, Amalapuram, Rajamundry, Eluru , Machilipatnam , Vijayawada

నష్టం అంచనాకు కేంద్ర బృందాలను పంపండి



అమిత్ షాకు సీఎం చంద్రబాబు లేఖ

- 70,900 హెక్టార్లలో వరి పంటకు నష్టం
- 28 వేల మందికి పైగా ప్రజల తరలింపు

అమరావతి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త) : ఆంధ్రప్రదేశ్‌పై ఆర్నబ్ తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందాలను త్వరితగతిన పంపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కోరారు. ఈ మేరకు ఆయనకు లేఖ రాశారు. తుఫాన్ కారణంగా రాష్ట్రంలో పంటలు, ఇళ్లు, రహదారులు, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని లేఖలో వివరించారు. నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి, బాధితులకు అవసరమైన సహాయం అందించేందుకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని చంద్రబాబు తెలిపారు. సహాయక చర్యల్లో భాగంగా 14 జిల్లాల్లో 16 జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్), 11 రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్) బృందాలను రంగంలోకి దించినట్లు పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల నుంచి 28 వేల మందికి పైగా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు వెల్లడించారు. ప్రభుత్వం చేపట్టిన ముందస్తు చర్యల కారణంగా ఇప్పటివరకు ప్రాణనష్టం నమోదు కాలేదని ముఖ్యమంత్రి లేఖలో పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు కంట్రోల్ రూమ్‌లు, రాష్ట్ర అత్యవసర ఆపరేషన్స్ కేంద్రం నిరంతరం పనిచేస్తున్నాయని వివరించారు.

మిగతా 8లో...

70,900 హెక్టార్లలో వరి పంట నీట మునక...

తుఫాన్ ప్రభావంతో వ్యవసాయ రంగానికి భారీ నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనాల్లో వెల్లడైందని చంద్రబాబు తెలిపారు. భారీ వర్షాల కారణంగా సుమారు 70,900 హెక్టార్లలో వరి పంట నీట మునిగినట్లు పేర్కొన్నారు. అలాగే 10,450 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్లు వివరించారు. కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, అనకాపల్లి,



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు

దీపావళి కానుక

డీఏ, డీఆర్ 3 శాతం పెంపు

న్యూ ఢిల్లీ , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త) : దీపావళి పండుగ వేళ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు తీపి కబురు అందించింది. కరువు భత్యం (డీఏ), కరువు ఉపశమనం (డీఆర్)ను 3 శాతం పెంచేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఈ పెంపుతో



టాటా గ్రూప్‌ను


నాశనం చేస్తున్నారు

మోదీ, అమిత్ షాలపై రాహుల్ గాంధీ ఫైర్

న్యూ ఢిల్లీ , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త) : లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ టాటా గ్రూప్‌పై సంచలన ఆరోపణలు చేశారు. టాటా సంస్థను 'నేర పూరితంగా నాశనం' చేస్తున్నారని, అయినా దేశంలోని వ్యాపారవేత్తలు భయంతో నోరు మెదపడం లేదని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన ఒక పోస్ట్ చేశారు. "భారతీయ వ్యాపార రంగం మోదీ, అమిత్ షాల ఆట

ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వాయిదా

- పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీలలో మార్పులు



అమరావతి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త) : ఆంధ్రప్రదేశ్‌లో జరగాల్సిన జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (జెడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికలు వాయిదా పడ్డాయి. గతంలో ప్రకటించిన షెడ్యూల్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు తేదీలను కూడా రెండు రోజుల పాటు వెనక్కి జరిపింది. వివరాల్లోకి వెళితే, గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 3వ తేదీన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ జరగాల్సి ఉంది. అయితే, తాజా నిర్ణయంతో పోలింగ్ తేదీని నవంబర్ 5వ తేదీకి మార్చారు. అదేవిధంగా, నవంబర్ 5న చేపట్టాల్సిన ఓట్ల లెక్కింపు ప్రక్రియను నవంబర్ 7వ తేదీన నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ మార్పులకు గల కారణాలను అధికారులు స్పష్టంగా వెల్లడించనప్పటికీ, పరిపాలనా సౌలభ్యం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద, ముందుగా ప్రకటించిన తేదీలతో పోలిస్తే పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు రెండూ రెండు రోజుల ఆలస్యంగా జరగనున్నాయి. ఈ మార్పులను అభ్యర్థులు, అధికారులు, ప్రజలు గమనించాలని ఎన్నికల సంఘం సూచించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్లను కొత్త తేదీలకు అనుగుణంగా అధికారులు సవరించుకుంటున్నారు.

విమాన హైజాక్ యత్నాన్ని అడ్డుకున్న



8లో

భారత పైలట్‌కు

అరుదైన గౌరవం

న్యూ ఢిల్లీ , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త) : విమానాన్ని హైజాక్ చేసేందుకు జరిగిన ప్రయత్నాన్ని ధైర్యంగా ఎదుర్కొని, 172 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించిన ఫ్లైదుబాయ్ విమాన సిబ్బందికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం అరుదైన గౌరవాన్ని అందించింది.

ఆర్నబ్ తుఫాన్ ఎఫెక్ట్



విద్యుత్ వ్యవస్థకు తీవ్ర నష్టం

అమరావతి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త) : ఆర్నబ్ తుఫాన్ కారణంగా ఏపీసీపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లింది. 156 (33/11 కేవీ) సబ్‌స్టేషన్లు, 576 (11 కేవీ) ఫీడర్లకు అంతరాయం ఏర్పడింది. ఇప్పటికే 93 సబ్‌స్టేషన్లు, 324 (11 కేవీ) ఫీడర్ల ద్వారా విద్యుత్ సరఫరాను అధికారులు పునరుద్ధరించారు. మరోవైపు 685 గ్రామాలు, 2,64,999 గృహ, వాణిజ్య (నాన్-అగ్రి) విద్యుత్ కనెక్షన్లకూ అంతరాయం కలిగింది. రంగంలోకి దిగిన అధికారులు 474 గ్రామాల్లో, 1,42,130 సర్వీసులను పునరుద్ధరించారు. మిగిలిన 1,22,869 సర్వీసులకు మరమ్మతులు కొనసాగుతున్నాయి.కాగా కృష్ణా జిల్లాలో అత్యధికంగా 560 గ్రామాలు, 94 సబ్‌స్టేషన్లు, 357 (11 కేవీ) ఫీడర్లపై తుఫాను ప్రభావం పడింది. దీని కారణంగా విద్యుత్ శాఖకు దాదాపు రూ. 30 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు ఏపీసీపీడీసీఎల్ అధికారులు అంచనా వేస్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణ పనుల కోసం 1995 మంది సిబ్బందితో కూడిన 399 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తుఫాన్ కారణంగా 30,878 వ్యవసాయ (ఏజీఎల్) సర్వీసులకు అంతరాయం కలిగిందని చెప్పారు. వాటిలో 14,343 సర్వీసులను పునరుద్ధరించామని తెలిపారు.



8లో

స్పెయిన్‌లో ఘోర రైళ్లు ప్రమాదం

50 మంది దుర్మరణం

న్యూ ఢిల్లీ , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త) : స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు హైస్పీడ్ రైళ్లు పరస్పరం ఢీకొనడంతో కనీసం 50 మంది మృతి చెందినట్లు సమాచారం. అయితే స్పెయిన్ ప్రభుత్వ అధికారులు ప్రాథమికంగా పది మంది మృతి చెందారని వెల్లడించారు. ఈ ప్రమాదంలో వందకు పైగా గాయపడినట్లు సమాచారం. ఇంకా అధికారులు ధ్రువీకరించలేదు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని

అర్నబ్ తుపానుతో ఇప్పటికే కుండపోత



8లో

ఏపీకి మరో 7 రోజుల పాటు

భారీ వర్ష సూచన

అమరావతి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త) : అర్నబ్ తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో కుండపోత వానలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రానికి మరో ఏడు రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం, కోస్తాంధ్ర, యానాంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. తీరం వెంబడి గంటకు 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు.

తుపాను ప్రభావం తగ్గే వరకు

క్షేత్ర స్థాయి విధుల్లోనే ఉండాలి : పవన్

- అర్నబ్ తుపాను సహాయక చర్యలపై జిల్లాల కలెక్టర్లతో పవన్ కళ్యాణ్ సమీక్ష
- సహాయ చర్యలు వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు
- విద్యుత్, రహదారులను వెంటనే పునరుద్ధరించాలని సూచన
- కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని నష్టంపై ప్రత్యేకంగా ఆరా తీసిన పవన్ కళ్యాణ్

అమరావతి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త) : అర్నబ్ తీవ్ర తుపాను తీరం దాటిన నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగం మొత్తం మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, తుపాను ప్రభావం పూర్తిగా తగ్గేంత వరకు అధికారులు క్షేత్ర స్థాయిలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బాపట్ల నుంచి శ్రీకాకుళం వరకు తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం మధ్యాహ్నం ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని ఆదేశించారు. ముఖ్యంగా తుపాను తీరం దాటిన డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అంతర్వేది పరిసరాలు, కాకినాడ జిల్లా తీర ప్రాంతాలపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. తన నియోజకవర్గమైన పిఠాపురం పరిస్థితిపై కూడా ఆరా తీశారు. ఉప్పాడ తీరంలో దెబ్బతిన్న రహదారి, కూలిపోయిన ఇళ్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. "ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. సహాయక చర్యలను మరింత పకడ్బందీగా చేపట్టాలి. తుపాను ప్రభావం తగ్గాక పంట నష్టం అంచనాలను అత్యంత పారదర్శకంగా నమోదు చేయాలి. చెరువుల గట్లు, వాగులు, వంకల్లో వరద ప్రవాహాన్ని నిరంతరం గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలి" అని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.



గంటకు 140 కి.మీ. వేగంతో గాలుల బీభత్సం

ఈ సమీక్ష సందర్భంగా, అధికారులు తుపాను పరిస్థితిని ఉప ముఖ్యమంత్రికి వివరించారు. యానాంకు దక్షిణంగా అర్ధరాత్రి 1:20 గంటలకు ప్రారంభమైన తీరం దాటే ప్రక్రియ ఉదయం వరకు కొనసాగిందని తెలిపారు. ఈ సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచాయని, గరిష్ఠంగా గంటకు 140 కిలోమీటర్ల వేగాన్ని కూడా తాకాయని పేర్కొన్నారు. బాపట్ల, కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, అనకాపల్లి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో

8 లో

APTEL/26/A2902


గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక

సంపాదకీయం

ఆధునిక యుగపు ప్రాచీన కథకుడు

రాయడం మొదలుపెట్టిన కొత్తలో నాకో సమస్య ఎదురైంది: ఎలా రాయాలి? అంటే పేపర్ మీద చేత్తో రాయాలా? లేక కంప్యూటర్‌లో టైప్ చెయ్యాలా? ఆలోచనా ప్రవాహాన్ని అక్షరాల్లోకి మార్చి లిపిబద్ధం చేసే ఆ ప్రక్రియకి చేతిరాత సులువా? టైపింగ్ సులువా? -- ఇవన్నీ ఈరోజుకీ, అంటే మూడు నవలలు రాసి ప్రచురించిన తర్వాత కూడా, నాకు అప్పుడప్పుడూ వచ్చే ఆలోచనలు. పేపర్ వాడకం మన దేశంలో మొదలవడానికి ముందు, అందంగా కత్తిరించుకున్న తాటాకుల మీద రాసేవాళ్ళని మనకి తెలుసు. అప్పట్లో కావ్యాలూ, ప్రబంధాలూ కవులు తమ శిష్యులకి చెప్తుంటే, శిష్యులు ఆ వాగ్ధారని అంతే వేగంగా గంటంతో తాటాకుల మీద అక్షరాలుగా రాసేవాళ్ళు. మరి వాటికి కాపీలు తీయాలంటే? కొందరు నెత్తిన తాటాకుల పుస్తకాలు పట్టుకుని ఊర్లు తిరుగుతూ, ఇళ్లలో పాడైన పాత గ్రంథాలు ఏవైనా ఉంటే ప్రతులు రాసి పెడతాం అనేవాళ్ళంట. వాళ్ళని వ్రాయసకాళ్ళు అనేవాళు ఇప్పుడు ఇవన్నీ ఎందుకు చెప్తున్నా అంటే, విశ్వనాథ సత్యనారాయణ గారు తన రచనలన్నీ ఎవరికో నెరేట్ చేస్తుంటే, వాళ్ళు రాసినవేనట. అంటే మన ప్రాచీన కవుల పద్ధతి అన్నమాట. కొంతకాలంగా విశ్వనాథ నవలలు వరసగా చదువుతున్నాను. వందా రెండువందల పేజీల నవలలే కాదు, 'వేయి పడగలు' లాంటి మహా ఉద్గ్రంథాలను మనసులో అక్షరీకరించి, నోటితో చెప్తుంటే ఎవరో రాసిపెట్టడం అనే ఆ ప్రాచీన ప్రక్రియ నేటి '+వఅఄ' రచయితగా నాకు ఆశ్చర్యం కలిగించింది. ఆయన రచనలు చదువుతుంటే ఆయన ఆ తిక్కన, ఎఱన, పోతన్న, పెద్దన్న పరంపరలోనివారే అనిపించింది. (ఆధునిక యుగపు ప్రాచీన కథకుడు). వర్తమానంలో విశ్వనాథ స్థానం ఏమిటి అన్నదానికి ఉదాహరణ, ఈమధ్య రచయిత్రి అపర్ణ తోట సంపాదకత్వంలో వచ్చిన 'అదే ప్రేమ' అనే క్వియర్ కథా సంకలనంలో మొదటి కథ ఆయన రాసిన 'భావనాసిద్ధి' కావడం. కథ మొదలుపెట్టడానికి ఒక ఎత్తుగడ కావాలి. పాఠకుడిని హుక్ చేసే ఒక ట్రిక్-- ఒక సంఘటన, ఒక వాక్యం, ఒక దృశ్యం, ఇలా ఏదైనా... విశ్వనాథ వారి నవలల్లో ఇప్పటిదాకా నేను చదివిన 'హ హ హు హు', 'మిహిరకులుడు', 'పులిముగ్గు', 'చెలియలికట్ట', 'బాణావతి' నవలల్లో అది క్లియర్‌గా కనిపిస్తుంది. లండన్ ట్రఫాల్గర్ స్క్వేర్‌లో రెక్కలుతెగి పడిన ఓ గంధర్వుడు కావొచ్చు; విద్య నేర్పిన గురువుగారితో తనలోని శాడిజమ్‌ను వివరించే రాకుమారుడు కావొచ్చు; ముందుకాళ్ళు పులివి, వెనకాళ్లు మనిషివి అయిన ఓ విచిత్ర జీవిని అన్వేషించడం కావచ్చు -- అన్నీ అద్భుతమైన ఎత్తుగడలు. (ఆయనకి ఇంగ్లీషు సినిమాలు చూసే అలవాటు ఉందని ఎవరో చెప్పారు. బహుశా, వాటి ప్రభావం కొంత ఉందేమో.) తెలుగు సాహిత్యం మీద ఆసక్తి ఉన్నవాళ్ళు కచ్చితంగా చదవాల్సిన రచన 'హ హ హు హు'. అది చదువున్నప్పుడు అక్కడక్కడా జోనథన్ స్విఫ్ట్ 'గలివర్ ట్రావెల్స్' గుర్తొచ్చింది. అలాగే ఇంగ్లీష్ ఏనిమేషన్ కామెడీ సిరీస్ 'బోజాక్ హార్స్‌మ్యాన్' కూడా గుర్తొచ్చింది. అందులో కూడా గుర్రం తలతో ఉండే ఒక మనిషి క్యారెక్టర్ ఉంటుంది. ఈ నవలలోనూ ఒకచోట ష్టశీతీంవ ఎఱఅ అనే మాట వస్తుంది. కొంతకాలం క్రితం 'హ హ హు హు'ను వెల్చేరు నారాయణరావు ఇంగ్లీషులో అనువాదం చేశారు. దీని తర్వాత నేను చదివిన నవల 'మిహిరకులుడు'. ఇంత భీకర బీభత్స జుగుప్సాకరమైన కథని ఒక ఛాందస సనాతన సంప్రదాయవాది, ఊహించి రాశాడా అనే ఆలోచనతో ఆశ్చర్యపోతూ చదివాను. ఇప్పుడు మనం సినిమాల్లో ట్రెండ్ లాగా చూస్తున్న స్త్రశీతీఎ ఖఱిఅశీఅ ఎతీఱిఎఱి లాంటి కథని ఆయన ఆ కాలంలోనే ఊహించి రాయడం, చదువుతూ ఆయన్ను నిందాస్తుతి చేస్తూనే ఉన్నాను. మధ్యమధ్య కొన్ని వాక్యాలు చాలా నచ్చాయి. ఉదాహరణకు, "మానవుని యొక్క మనస్సు పుండువంటిది. పుండు మానినట్లుండును. లోన పచ్చిగానే యుండును. నిముసములో మరల పుండగును. లేదా లోన సలపరింత యుండును. అందుచేత క్రొత్తక్రూరకర్మ కలిగినపుడు వ్యాధి తిరుగ బెట్టినట్లుండును." విశ్వనాథ నేపాల రాజవంశ నవలలు, కాశ్మీర రాజవంశ నవలలు పేరుతో కొన్ని వరస నవలలు రాసారు. నేను చదివిన తర్వాతి నవల 'పులిఁమ్రుగ్గు' మగధ రాజవంశ నవలల్లోనిది. కానీ వీటికి ఆయన పురాణ వైరి గ్రంథమాల అని పేరు పెట్టారు. ఈ సిరీస్‌లో 12 నవలలు రాసారు. పురాణవైరి గ్రంథమాలలో, ఎనిమిదవ నవల 'పులిఁమ్రుగ్గు'. ఈ నవల చదివిన తర్వాత నాకు అనిపించింది ఏంటంటే వీటిని చారిత్రక నవలలుగా అస్సలు పరిగణించకూడదు. చారిత్రక వ్యక్తుల పేర్లు పెట్టి తనకి నచ్చిన కథ రాసుకున్నారాయన. అచ్చంగా మధిర సుబ్బన్న దీక్షితులు కాశీమజిలీ కథల్లాగే. వాటిని ఎలా చదువుతామో, వీటిని కూడా అలాగే చదవాలి. ఈ కథలో నాకు బాగా నచ్చింది. ఆయన ఊహాశక్తి. అలాగే మనిషిలో ఉండే అనేక వికారాలు, విపరీతాలు, వాసనలు ఆయన పైపైనే అయినా ముట్టుకునే ప్రయత్నం చేశారు. మనిషికి ఉండే అనేక వికారాలలో ఖఅఅఎఱిశ్రీ టఔఅంష్ట ఒకటి. దానిని ఈ నవలలో ప్రధానాంశంగా తీసుకోవడం, కథని ఒక థ్రిల్లర్ లాగా నడిపించడం ఈ నవల ప్రత్యేకత. ఇక ఆయన మార్కు ధర్మాధర్మ వ్యాఖ్యానాలు, విశ్లేషణలు... కొంచెం ఓపిగ్గా భరించాలి. తర్వాత చదివింది 'చెలియలికట్ట'. చలం 'మైదానం' నవలకు కౌంటర్‌గా విశ్వనాథ ఈ నవల రాసారట. స్త్రీ పురుషులు స్వేచ్ఛగా ఏ అడ్డూ అదుపూ లేకుండా జీవితాన్ని మైదానంలా అనుభవించాలి అని చలం రాస్తే, ఎగిసిపడే సముద్రానికి కూడా చెలియలికట్ట ఉండాలని లేకపోతే ప్రళయం అయి ముంచెత్తుతుందని పెద్దాయన ఉద్దేశమట. ఈ నవల 1935లో రాసారు. 'మైదానం' అంతకుముందే వచ్చి ఉండాలి. చదువుతుంటే, నాకు 'మైదానం' కన్నా ఈ కథనమే (ఖుతీతీఖ్ఞఅశీఅ) ఎక్కువ నచ్చింది. మధ్య మధ్య ఆయన కొన్ని వాదనలు చదవడానికి బాగున్నాయి. ఉదాహరణకి: "లోకములో జనులెక్కువ మంది మూఢులు. ఆవేశము కొలది పరుల అనుభవము తమదిగా స్వీకరింతురు. ఆవేశము లేకుండ పూర్వుల అనుభవము సంప్రదాయమను పేర స్వీకరించుట తప్పును, తోడి వాని అనుభవము నావేశముతో క్రొత్తయని స్వీకరించుట ఒప్పునుగనో!" మరొకటి: "జీవితము వర్తకము వంటిది. ప్రతిదినము లాభనష్టములు చూచుకొనినచో తెలియదు. ఒక్కొక్కప్పుడు ఏ సంవత్సరమున కా సంవత్సరము లెక్కచూచినను లుగస్తైను కనిపించవచ్చును. పదియేండ్ల మొత్తముమీద నెంత పెట్టుబడి పెట్టితిమో, యెంత తిరిగి వచ్చినదో, యెంత సరుకు మిగిలినదో చూచుకొని లాభనష్టములు తేల్చుకొన వలయును." ఈ నవల చదువుతున్నంతసేపూ నాకు శరత్, ఠాగూర్ గుర్తొచ్చారు. కొన్ని పంటికిందరాళ్లలా తగిలిన మాటలు కూడా ఉన్నాయి: రంగ-- మనమిరువురము బ్రాహ్మణులము. మన సంతానము బ్రాహ్మణులగుదురు. రత్నా-- బంగినపల్లి చెట్టున కాయ కాచును. ఆ కాయలో పురుగు పడినచో దానిని సేవింపరు. వర్ణము వర్ణత్వమాత్ర విశిష్టమై యేమి శోభించును? దానియందు స్వచ్ఛత్వము కూడ నుండవలయును. ఆడామగా అన్న గీతలే చెరిగిపోతున్న ఈ కాలంలో గురించి రాసిన ఈ నవలని ఎలా చూడాలి?

తన రచనలు భవిష్యత్ తరాల వాళ్ళు చదవకుండా గ్రాంథికంలో రాసి ఆయనే జాగ్రత్తపడ్డాడు. వాటిని సులభ వ్యవహారికం లోకి మార్చే ప్రయత్నం వారి వారసులు చేస్తారనైతే అనుకోవడం లేదు.'



ఎడిటర్ : దొండ్లవాగు భవ్య

రైల్వే అండర్ బ్రిడ్జ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్



అనకాపల్లి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): బుధవారం ఉదయం అనకాపల్లి పట్టణంలో ఫ్లై ఓవర్ రైల్వే అండర్ బ్రిడ్జ్ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మరియు జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్నబ్' తుఫాను వర్షాల ముప్పు తో ?నిండిపోయిన అండర్ బ్రిడ్జ్ కింద నీరు చేరకుండా భారీ సామర్థ్యం కలిగిన డ్రైనేజీ పంపులు, మోటార్లు ఏర్పాటు చేయాలని మరియు కాలువల పూడికతీత పనులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారుల ఆదేశించారు . రోడ్డులు మరియు డ్రైనేజీ కాలువలలో ఎటువంటి నాణ్యత లోపాలు ఉండకూడదని ఆర్ అండ్ బి, రైల్వే మరియు మున్సిపల్ అధికారులను హెచ్చరించారు. ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ రహదారుల నిర్వహణ మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై దృష్టి సారించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్, రైల్వే ఇంజనీరింగ్ అధికారులు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

శారదా-పెద్దేరు నదుల ప్రవాహంపై వరద తీవ్రత పరిశీలన

బుధవారం ఉదయం చోడవరం మండలం భోగాపురం వద్ద శారదా నది– పెద్దేరు నదుల కలయిక సంగమ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మరియు జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ క్షేత్రస్థాయి పర్యవేక్షణ నిర్వహించారు?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అర్నబ్' తుఫాన్ వరద ముంపు తో నిండిపోయిన నదుల ప్రవాహ పరిస్థితి, కరకట్టల బలం, ముంపునకు గురై ఉన్న శారదా – పెద్దేరు నదుల కలయిక సమీప గ్రామాల ప్రజల భద్రతపై అధికారులతో సమీక్షించారు. వరద ఉధృతి వల్ల స్థానిక ప్రజలకు, పంట పొలాలకు ఎటువంటి విపత్తు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ?నదీ తీర ప్రాంతాల్లో బలహీనంగా ఉన్న కరకట్టలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టి, బలోపేతం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. అర్నబ్' తుపాను కారణంగా ?వర్షాలు ఎక్కువగా పడుతున్నాయని ముంపు ప్రమాదం ఉన్న భోగాపురం మరియు పరిసర గ్రామాల ప్రజలను అలర్ట్ చేయడానికి ప్రత్యేక హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్, మరియు పంచాయతీ రాజ్ శాఖల అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటూ, సమన్వయంతో పనిచేయాలని సూచించారు.?ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్, తహశీల్దార్, ఇరిగేషన్ శాఖ అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గార మండలం వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో జోరు

గార , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): గార మండలంలో వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి పీస శ్రీహరి ఎన్నికల ప్రచారంలో వైసీపీ నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. గార మండలంలోని గార, రామచంద్రాపురం, ఆరంగిపేట, కుమ్మరిపేట, జల్లువలస, శిమ్మపేట, జొన్నలపాడు, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో సామాన్య ప్రజలకు ఆశించిన ప్రయోజనాలు అందడం లేదని విమర్శించారు.నిత్యవసర సరుకులు, కూరగాయల ధరలు పెరిగి సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు. రేపు జరగనున్న ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, మార్పు పృధ్వి, గొలివి రమణమూర్తి, రుప్ప శ్రీనివాస,మార్పు మన్మధరావు, అరంగి రమణబాబు, దాసరి అప్పన్న కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన గవర్నర్ అశోక్ గజపతి రాజు



.విజయనగరం , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త) : విజయనగరం నగరపాలక సంస్థకు జరుగుచున్న ఎన్నికలలో భాగంగా ఈరోజు గోవా రాష్ట్ర గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు,వారి సతీమణి సునీల గజపతి రాజు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా స్వామ్యంలో ఓటు హక్కును వినియోగించు కోవడం అందరి బాధ్యత అని, దీనిద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఆయన ఆకాంక్షించారు.

జైలులో కలిశారు..ముఠాగా ఏర్పడ్డారు




ఏలూరు క్రైం , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): వారంతా జైలుల్లో ఒకరి కొకరు పరిచయం అయినవారే. వారందరిపై వివిధ తీవ్రమైన కేసులు కూడా ఉన్నాయి. ఒక ముఠాగా ఏర్పడ్డారు. గత కొంతకాలం నుంచి అర్ధ రాత్రి వేళ పొలాల్లోకి వెళ్ళి రైతుల పంటలకు నీళ్ళు అందించడానికి మోటా ర్లకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్లను వారు టార్గెట్ చేసుకున్నారు. ఒకొక్క ట్రాన్స్‌ఫరాన్ని 30 నిముషాల నుంచి 40 నిముషాలలోపు పగుల గొట్టేసి దానిలో ఉన్న రాగి వైరును అపహరిస్తున్నారు. ట్రాన్స్‌ఫా ర్మర్‌ను పగులగొట్టేందుకు మూడంచెల పద్ధతిలో వారు కాపలా కూడా పెటు టకోవడం విశేషం. విద్యుత్ సరఫరా ఉన్న ఒక ఇనుప చైన్‌ను ఆ వైర్లపైకి వేసి బ్రేక్ డౌన్ చేసి క్షణాల్లో ట్రాన్స్‌ఫరానికి వచ్చే విద్యుత్ వైర్లను కట్ చేసేస్తున్నారు. తిరిగి కరెంటు వచ్చేలోపే ఈ పనిని చేసేస్తున్నారు. ఇక ట్రాన్స్‌ఫరాన్ని 30 నిముషాల వ్యవధిలో పగులగొట్టేస్తున్నారు. ఈ పనిచే యడానికి కారు, ఒక మోటారు సైకిల్ అవసరమైన టూల్ కిట్లను విని యోగిస్తున్నారు. ఇలాంటి ముఠా ఏకంగా ఏలూరు, తూర్పు గోదావరి జిల్లా ల్లోని 35 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫరాలను ధ్వంసం చేసి 1020 కేజీల వైర్లను తస్కరించిన ఆరుగురు సభ్యుల ముఠాను లక్కవరం పోలీసులు అరెస్టు చేశారని జిల్లా ఎస్పీ కేపీఎస్ కిషోర్ చెప్పారు. ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈముఠా వివరాలను వెల్లడించారు. లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలో పొలాలపై ఉన్న వ్యవసాయ ట్రాన్స్‌ఫారాలను పగులగొట్టి రాగివైరు అపహరించుకుపోయారని ఫిర్యాదు అందడంతో లక్కవరం ఎస్ఐ జబీర్ కేసు నమోదు చేశారు. జంగారెడ్డిగూడెం సీఐ సుభాష్, లక్కవరం ఎస్ఐ జబీర్ వారి సిబ్బంది కలిసి మంగళవారం ఉదయం ఏలూరు రోడ్డులోని గురవాయి గూడెం గ్రామ సమీపంలో జీడిగింజల ఫ్యాక్టరీ వద్ద వాహనాల తనిఖీలు చేప ట్టారు. ఈ తనిఖీల్లో ఎపీ 05డిఎల్3333 గల క్రిటా కారు, ఒక మోటారు సైకిల్‌ను ఆపగా అందులో ఉన్న ఐదుగురు వ్యక్తు లు, ఒక బాలుడు పారిపోవడానికి ప్రయ త్నించగా అదుపులోకి తీసుకున్నా రు. ఆ కారులో రాగివైరు, పలు వస్తువులు ఉన్నాయి. దీంతో వారిని విచారించారు. ద్వారకాతిరుమల మండలం కూర్ల లక్ష్మీ పురం గ్రామానికి చెందిన కోడూరు రవితేజ (28)పై జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌లో సస్పెక్ట్ షీటు ఉంది. గతంలో నకిలీ నోట్ల చలామణి, చీటింగ్ కేసులు, హత్యా కేసులు, దోపిడీ కేసులు, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 32పైగా కేసులు ఉన్నాయి. చింతలపూ డికి చెందిన చుంద్రు అనిల్‌కుమార్ (27)పై గతంలో పది ట్రాన్స్‌ఫరాలు పగులగొట్టిన కేసులు ఉన్నాయి. రెడ్డిగూడెం మండలం రాముడుకుం ట చెరువునకు చెందిన అన్నెంలోకేష్ (19), పశ్చిమ గోదావరి జిల్లా ఉ ండి మండలం కోలమూరు గ్రామానికి చెందిన దగ్గుపల్లి జోగ మారేష్ (22)పై గతంలో గణపవరం పోలీస్ స్టేషన్‌లో రెండు గంజాయి కేసులు ఉన్నాయి. అదే గ్రామానికి చెందిన ముప్పా జగన్ (22), మరో చట్టంతో విబేధించిన బాలుడు (15)లను అరెస్టు చేశారు. కోడూరి రవితేజ హత్యాయత్నం కేసులో ఏలూరు జిల్లా జైలులో ఉండగా వీరందరిని పరిచయం చేసుకుని ఆతరువాత ట్రాన్స్‌ఫరాలను సులువుగా పగులగొట్టి వాటిలో ఉ న్న రాగి వైర్లను అపహరించి వాటిని విక్రయిస్తూ సొమ్ములు చేసుకు ంటున్నా రు. వీరందరిని అరెస్టు చేసి వెయ్యి 20 కేజీల రాగివైరు (10 లక్షల విలువ), కారు, మోటారు సైకిల్, ట్రాన్స్‌ఫరాన్ని పగుల గొట్టడానికి ఉపయోగించే టూల్ కిట్లను స్వాధీనం చేసుకున్నారు. జంగారెడ్డిగూ డెం పోలీస్ స్టేషన్ పరిధిలో 8 ట్రాన్స్‌ఫారాలు, లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధి లో 8 ట్రాన్స్‌ఫారాలు, నల్లజర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 15 ట్రాన్స్‌ఫా రాలు, కొయ్యలగూడెం స్టేషన్ పరిధిలో రెండు ట్రాన్స్‌ఫారాలు, దేవరపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 1 ట్రాన్స్‌ఫారాలు, భీమడోలు పోలీస్ స్టేషన్ పరిధి లో 1 ట్రాన్స్‌ఫారం పగులగొట్టి రాగివైరు అపహరిం చారని ఎస్పీ వివరించారు. నేరస్తుల ను అరెస్టు చేసిన జంగారెడ్డిగూడెం సీఐ ఎంవి సుభాష్, ఎస్ఐలు జబీర్,ఎన్ వీర ప్రసాద్, ఏఎస్ఐ ఎన్‌వీ సంపత్‌కుమార్, జంగారెడ్డి గూడెం కానిస్టేబుళ్ళు ఎన్.రమేష్, ఎన్‌కె షాన్‌బాబులను ఎస్పీ అభినందించారు.

కొణతాల ప్రతిష్టకు సవాల్ గా మారిన ఎన్నికలు

అనకాపల్లి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): అనకాపల్లి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు సీనియర్ రాజకీయ నాయకులు కొణ తాల రామకృష్ణ ప్రతిష్టకు సవాల్ గా మారింది. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు.. ప్రభుత్వంపై వ్యతిరేకత.. క్యాడర్లు అసంతృప్తి... సీనియర్లను పక్కన పెట్టడం సోదరులు పార్టీకి దూరంగా కావడం....వంటి అంశాలు కూటమికి ఇబ్బందిగా మారాయి.. వాటన్నిటిని సమన్వయం చేస్తూ రామకృష్ణ ముందుకు సాగుతున్నారు.. కూటమి అధికారంలో ఉండటం ఒక్కటే అనుకూలం.. ప్రధానంగా కూటమిలో బిజెపి టిడిపి పోటీ చేస్తున్న 111 108 107 స్థానాల్లో జనసేన సంపూర్ణ సహకారం అందిస్తున్నప్పటికీ జనసేన గుర్తుపై పోటీ చేస్తున్న 109 110 112 స్థానాల్లో టిడిపి బీజేపీ నుంచి తగిన సహకారం అందటం లేదని అభ్యర్థులు గగ్గోలు పెడుతున్నారు..గ్లాస్ సింబల్ పై పోటీ చేస్తున్నటువంటి మూడు వార్డుల్లో జనసేనకు ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. ఇప్పుడిప్పుడే విషయం గుర్తించిన జనసేన పెద్దలు దానిని సర్దుబాటు చేసేందుకు చర్యలు చేపట్టారు.వ్యూహరచన చేయడంలో దిట్టగా ఉన్న బలహీనమైనప్పటికీ ఓటర్లు మాత్రం వైసీపీని వైయస్ జగన్‌ను దృష్టిలో పెట్టుకొని సానుకూలంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది... ఈ మూడు రోజులు ఇరు పార్టీలకు కీలకం,, వైసీపీ నేతలు బుధవారం వివేకానంద హాల్లో సమావేశం ఏర్పాటు చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్యాడర్కు దిశా నిర్దేశం చేశారు, సమన్వయంతో వ్యవహరిస్తున్నారు,, సామ దాన దండోపాయాలు వినియోగిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ కొణతాల ఇమేజ్ ముందు ఏ మేరకు నిలుస్తాయో వేచి చూడాలి



తుఫాన్ హెచ్చరికలతో దుర్గగుడి అధికారుల అప్రమత్తం..ఘాట్ రోడ్డులో ఈవో తనిఖీలు



విజయవాడ , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): తుఫాన్, భారీ వర్షాల హెచ్చరికలతో దుర్గగుడి అధికారులు అప్రమత్తమయ్యారు. ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డులో కీలక ప్రాంతాలను ఈవో వి.కె.శీనా నాయక్ పరిశీలించారు. ఓం టర్నింగ్, ఘాట్ రోడ్డు, టోల్ గేట్ వద్ద క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు. కొండపై నుంచి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా డ్రైనేజీ మార్గాలను పరిశీలించారు. డ్రైనేజీల్లో పూడిక తొలగించి నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గతంలో కొండచరియలు జారిపడిన సున్నిత ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. భారీ వర్షాలకు రాళ్లు జారిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని ఈవో ఆదేశించారు. కనకదుర్గ నగర్ మార్గంలో భక్తుల రాకపోకలను పరిశీలించారు. వర్షాల వల్ల సాధారణ భక్తులకు ఇబ్బందులు కలగకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం తలెత్తకుండా ప్రత్యామ్నాయ జనరేటర్లు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. చలి, వర్షాల నేపథ్యంలో భక్తులకు నిరంతరాయంగా వేడి అన్నప్రసాదం అందించాలని ఈవో శీనా నాయక్ ఆదేశించారు. భక్తుల భద్రతే లక్ష్యంగా దుర్గగుడి యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది.

ప్రతి ఒక్కరూ రైతులకు అండగా నిలవాలి : మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): అర్నబ్ తుఫాన్ ప్రభావంతో జిల్లాలో వ్యవసాయ, ఉద్యానవన పంటలకు జరిగిన నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి, వాస్తవ వివరాలతో నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కు, అధికారులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఫోన్‌లో జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి, తుఫాన్ ప్రభావం, పంటల పరిస్థితి, రైతులకు అందించాల్సిన సహాయక చర్యలపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లాలో పంట నష్టాన్ని సాధ్యమైనంత మేరకు తగ్గించడంతో పాటు, నష్టపోయిన రైతులకు అండగా నిలిచేందుకు వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి వ్యవసాయ సిబ్బంది నుంచి మండల, జిల్లా స్థాయి అధికారుల వరకు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. గ్రామాల్లో రైతులను నేరుగా కలిసి మాట్లాడి, తుఫాన్ కారణంగా ఏయే పంటలకు ఎంతమేర నష్టం వాటిల్లిందో క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. వరి సహా ఇతర వ్యవసాయ పంటలు, ఉద్యానవన పంటల పరిస్థితిని సమగ్రంగా అంచనా వేయాలని స్పష్టం చేశారు. పంటలవారీగా, గ్రామాలవారీగా, రైతులవారీగా నష్టం వివరాలను సేకరించి, క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించే నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రాథమిక నష్టం అంచనాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందించడంతో పాటు, సమగ్ర నివేదికలను నిర్ణీత సమయంలో సమర్పించాలని ఆదేశించారు. పంట నష్టానికి సంబంధించిన వివరాల సేకరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. తుఫాన్ ప్రభావంతో పొలాల్లో నీరు నిలిచిన ప్రాంతాలను గుర్తించి, పంటలకు మరింత నష్టం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించిన వెంటనే క్షేత్రస్థాయి సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి, పంటల సంరక్షణకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలన్నారు. కోతకు సిద్ధంగా ఉన్న పంటలు, కోత కోసిన అనంతరం పొలాల్లో లేదా కల్లాల్లో ఉన్న ధాన్యం తడవకుండా రైతులకు తగిన జాగ్రత్తలు వివరించాలని పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ పంట నష్టం అంచనాలు, పంటల సంరక్షణ చర్యలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించాలని, అర్హులైన రైతులకు ప్రభుత్వ నిబంధనల మేరకు సహాయం అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ కు సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పంట నష్టం అంచనాల ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు అవసరమైన సహాయక చర్యలను సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కు ఆదేశించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.

పెద్దేరు రిజర్వాయర్ నుంచి నీటి విడుదల..అనకాపల్లి జిల్లా ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి

అనకాపల్లి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): ఆర్నబ్ తుఫాన్ నేపథ్యంలో పెద్దేరు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేశామని.. ప్రభావిత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ సూచించారు. నదులు, వాగులు, కాలువల సమీపానికి వెళ్లవద్దని హెచ్చరించారు. నీటి ప్రవాహ ప్రాంతాల్లో పశువులను మేపేందుకు తీసుకెళ్లవద్దని తెలిపారు. అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మాడుగుల మండలంలోని పోతనపూడి, వీ.వీ. అగ్రహారం గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అలాగే అనకాపల్లి మండలంలోని తగరంపూడి, వెంకుపాలెం, సీతానగరం, తుంపాల, సత్యనారాయణపురం, కొత్తూరు గ్రామాల ప్రజలు అలర్ట్‌గా ఉండాలన్నారు. బుచ్చయ్యపేట మండలంలోని వడ్డాది, విజయరామరాజు ప్రాంతాల వారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇటు చోడవరం మండలంలోని గౌరీపట్నం, జన్నవరం, బెన్నవోలు, పి.ఎస్. పేట గ్రామవాసులు.. కశింకోట మండలంలోని కశింకోట, తేగాడ, పెరంటాలపాలెం, జోగారవుపేట గ్రామస్థులతో పాటు రాంబిల్లి మండలంలోని కొత్తూరు, రజాల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నుంచి తుని వెళ్లే ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. నాతవరం మండలం గన్నవరం మెట్ట వద్ద వెదురుగడ్డ (దొంగగడ్డ) ఆర్‌అండ్‌బీ రహదారిపై ప్రమాదకర స్థాయిలో వరదనీరు ప్రవహిస్తోంది. దీంతో ప్రయాణికుల భద్రత దృష్ట్యా అధికారులు ఆ మార్గంలో ట్రాఫిక్‌ను మరో మూడు గంటల పాటు నిలిపివేశారు. నర్సీపట్నం నుంచి తుని వెళ్లే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాన్ని వినియోగించాలని నర్సీపట్నం సీఐ రేవతమ్మ సూచించారు. మోసయ్యపేట–నాతవరం–గొలుగొండపేట–అల్లిపూడి–కోటనందూరు మీదుగా తుని చేరుకోవాలని సీఐ తెలిపారు.

హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల పరిశీలకురాలి తనిఖీలు

ఆలమూరు , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జనరల్ అబ్జర్వర్, ఐఏఎస్ అధికారి పుప్పాల ప్రశాంతి మంగళవారం ఆలమూరు మండలంలోని హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు.అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై ఆమె అధికారులతో సమీక్షించారు. పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

జనసేన ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేసిన తుమ్మలపల్లి రమేష్

జగ్గంపేట , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): కాకినాడ జిల్లా జగ్గంపేటలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జగ్గంపేట నియోజకవర్గ పరిధిలో జనసేన పార్టీ తరపున ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ బి-ఫారాలనుఅందజేశారు.ఈ సందర్భంగా పార్టీ తరపున ఎన్నికల బరిలో నిలుస్తున్న అభ్యర్థులకు బీ-ఫారాలను అందజేసి, ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సమన్వయం తోముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమం లో గండేపల్లి మండల జడ్పీటీసీ అభ్యర్థి మంగిన శ్రీనివాస్, గన్నీ లక్ష్మి, రామచంద్రపురం ఎంపీటీసీ అభ్యర్థి, గెద్దనాపల్లి జడ్పీటీసీ అభ్యర్థి, కిర్లంపూడి 3వ ఎంపీటీసీ అభ్యర్థిని, ఉప్పలపాడు, సూరంపాలెం, నీలాద్రిరావుపేట, మల్లేపల్లి, జగ్గంపేట 3వ ఎంపీటీసీ, రామవరం 2 అభ్యర్థి,రాజపూడి 1వ ఎంపీటీసీ, కాట్రావులపల్లి, గోకవరం 4వ ఎంపీటీసీ, అచ్యుతాపురం, కొత్తపల్లి ఎంపీటీసీ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్నబ్ తుపానుతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సూచనలు

రాజానగరం , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్నబ్' తుఫాను తీవ్రరూపంగా ఉన్నందున, నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజల, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరారు. వర్షాలు, ఈదురుగాలులు తీవ్రమయ్యే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు లేదా పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని,రైతన్నలు కోత దశలో ఉన్న పంటలను, ధాన్యాన్ని వర్షానికి తడవకుండా భద్రపరుచుకోవాలని సూచించారు.సాధ్యమైనంత వరకు సురక్షిత ప్రదేశాల్లో నిల్వచేసుకోవాలని,అత్యవసరం అయితే తప్ప బయటికి రావొద్దన్నారు.. భారీ గాలుల వల్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు పడిపోయే ప్రమాదం ఉందని, పాత భవనాలు, చెట్ల కింద నిలబడకూడదని సూచించారు. మందులు, తాగునీరు, ఎమర్జెన్సీ లైట్లు నిత్యావసరాలను సిద్ధంగా ఉంచుకోవాలని,ఏ క్షణంలోనైనా ప్రజలకు సహాయం అందించడానికి స్థానిక యంత్రాంగం మరియు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉన్నారని భరోసా ఇచ్చారు.ఏ విధమైన అత్యవసర పరిస్థితి వచ్చినా వెంటనే అధికారులను లేదా తమ కార్యాలయాన్ని సంప్రదించాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరారు.

అర్నబ్ తుపానుతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీ పురందేశ్వరి



రాజమహేంద్రవరం , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): అర్నబ్ తుపాను ప్రభావంతో తూర్పు గోదావరి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు, గంటకు 130 నుంచి 140 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి విజ్ఞప్తి చేసారు. ఇప్పటికే వర్షాలు పడుతున్నందున, తుపాన్ ప్రభావం తీవ్రంగా ఉంటుందని హెచ్చరికలు వచ్చినందున అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇంటి నుంచి బయటకు రావద్దని ఆమె సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. మత్సకారుల వేటకు వెళ్లకుండా చూడాలని, పంటలకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని, పశువులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచి అవసరమైన పశుగ్రాసం , వైద్య సేవలు అందు బాటులో ఉంచాలని అధికారులకు ఎంపీ పురందేశ్వరి సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు చేర్చేందుకు అవసరమైన అన్నిరకాల చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆస్తినష్టం, ప్రాణ నష్టం జరక్కుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు.తుపాను కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే వీలైనంత త్వరితగతిన పునరుద్ధరించే చర్యలు చేపట్టాలని, చెట్లు, హోర్డింగుల కారణంగా రాకపోకలకు ఎక్కడైనా అంతరాయం కలిగితే యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, ప్రమాదకరంగా ఉన్న హోర్డింగులు, బ్యానర్లను వెంటనే తొలగించాలని ఎంపీ పురందేశ్వరి సంబంధిత అధికారులకు సూచించారు.

కూటమి క్లీన్ స్లిప్ తో విజయం ఖాయం : జ్యోతుల నెహ్రూ, నవీన్



జగ్గంపేట , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): కాకినాడ జిల్లా జగ్గంపేట రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి నెలకొంది. తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ అభ్యర్థులకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా బీ-ఫారాలు అందజేశారు.జగ్గంపేట జెడ్పీటీసీ అభ్యర్థిగా జీను మణిబాబు, కిర్లంపూడి జడ్పీటిసి అభ్యర్థి తోట రవి, గోకవరం జెడ్పీటీసీ అభ్యర్థిగా రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కన్నబాబు కుమార్తె డాక్టర్ తీనా కేర్లిన్ లకు బీ-ఫారాలు అందజేశారు. అలాగే ఎంపీపీ అభ్యర్థులుగా జగ్గంపేట నుండి రేఖా ధనలక్ష్మీ బుల్లిరాజు, గోకవరం నుండి జనపరెడ్డి హిమ శైలు సుబ్బారావు, కిర్లంపూడి నుండి అల్లు ఉదయశ్రీ విజయకుమార్, గండేపల్లి నుండి శ్రీమంతుల నాగరత్నంలకు బీ-ఫారాలు అందించారు. వీరితో పాటు జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాలకు చెందిన టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థులందరికీ బీ-ఫారాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమమే మనకు శ్రీరామరక్ష అని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో కూటమి పట్ల అపారమైన విశ్వాసం ఉందని, ఈ స్థానిక ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా దక్కవని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అడపా భారత్, కన్నబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, వీరం రెడ్డి కాశిబాబు, పిల్ల చంటిబాబు, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో మద్దతివ్వండి : ఎమ్మెల్యే నల్లమిల్లి



అనపర్తి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పెదపూడి మండల పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ సభ్యులతో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమావేశమయ్యారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి, జెడ్పీటీసీ, ఎంపీటీసీ కూటమి అభ్యర్థులకు మద్దతివ్వాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2019, 2024 ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు తెలిపిన క్రైస్తవ సంఘ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.గతంలో రహదారుల దుస్థితితో ప్రజలు ఇబ్బందులు పడగా,ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. పెదపూడి మండలంలోని పలు గ్రామాల మధ్య లింకు రహదారులను మెరుగుపరిచామని,స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ) నూతన భవనాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నాయని చెప్పారు. స్థానిక సంస్థలకు నిధులు అందుబాటులోకి వస్తే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావడం ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని వివరించారు.స్థానిక సంస్థల్లోనూ కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి అభివృద్ధికి సహకరించాలని కోరారు.జనసేన తరపున జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాగుకు గాజు గ్లాసు గుర్తుపై,ఆయా గ్రామాల్లో పోటీ చేస్తున్న ఎంపీటీసీ అభ్యర్థులకు వారి గుర్తులపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పెదపూడి మండల జెడ్పీటీసీ, ఎంపీటీసీ కూటమి అభ్యర్థులు, పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ సభ్యులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

జిబిఆర్ లో వాకర్ లను కూటమి అభ్యర్థులకు మద్దతు కోరిన ఎమ్మెల్యే

అనపర్తి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): అనపర్తి జి బి ఆర్ కాలేజ్ గ్రౌండ్స్ లో వాకర్స్ తో అనపర్తి జెడ్పీటీసీ, ఎంపీటీసీ కూటమి అభ్యర్థులతో కలసి సమావేశమై,ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వమని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో అనపర్తి జెడ్పీటీసీ, ఎంపీటీసీ కూటమి అభ్యర్థులు, అనపర్తి మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రూ.25 కోట్లతో కంబాలచెరువు వద్ద డ్రైనేజీ నిర్మాణం

ఏళ్ల నాటి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): అర్నబ్ తుపాను నేపథ్యంలో నగరంలో నీట మునిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించిన రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కంబాల చెరువు, తుమ్మలోవ ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న డ్రెయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సుమారు రూ. 25 కోట్లతో పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించినట్లు, నెలాఖరులో పనులు ప్రారంభించి నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా చర్యలు చేపడతామని వివరించారు. ఏళ్ల తరబడి ప్రజలు ఎదుర్కొంటున్న నీటి నిల్వ, ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

తుపాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. తుపాను ప్రభావం కారణంగా విద్యుత్ స్తంభాలు, చెట్లు దెబ్బతినే ప్రమాదం ఉన్నందున ప్రజలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులను బయటకు పంపకుండా ఇళ్లలోనే సురక్షితంగా ఉంచాలని సూచించారు. కనీసం రెండు రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులు, తాగునీరు, అవసరమైన మందులను ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు.

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఎస్పీ పర్యటన



అనకాపల్లి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): జిల్లాలో తుఫాను ప్రభావం, భారీ వర్షాల నేపథ్యంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ అనకాపల్లి, బుచ్చయ్యపేట మండలాల్లోని పలు ముంపు, సమస్యాత్మక ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. నీటి ప్రవాహం, వంతెనల పరిస్థితి, ముంపు ముప్పు ఉన్న గ్రామాలను స్వయంగా పరిశీలించి క్షేత్రస్థాయి అధికారులకు తగిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఎస్పీ అనకాపల్లి మండల పరిధిలోనిలి వెంకుపాలెం వద్ద గల శారదా నది ప్రవాహాన్ని పరిశీలించారు. పెద్దేరు రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసినందున నదిలో నీటి ఉధృతి పెరుగుతోందని, దిగువ ప్రాంత ప్రజలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం సుందరయ్యపేట నుండి వెంకుపాలెం వెళ్లే మార్గంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వెదుళ్ళగడ్డ కాజ్‌వే/బ్రిడ్జి ప్రాంతాన్ని సందర్శించి రాకపోకలను నిలిపివేయాలని ఆదేశించారు. అలాగే బుచ్చయ్యపేట మండలంలోనిలి వడ్డాది బ్రిడ్జి, విజయరామరాజుపేట ప్రాంతాలను పరిశీలించారు. వడ్డాది వద్ద ఉన్న డౌన్ కాజ్‌వే పూర్తిగా నీట మునిగిపోగా, విజయరామరాజుపేట వద్ద టెంపరరీ కాజ్‌వే వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన పరిస్థితిని సమీక్షించారు. వడ్డాది పైవంతెన పాతది కావడంతో ప్రమాదాలను నివారించేందుకు వైద్య అత్యవసరాలు, నిత్యావసరాలు (రేషన్/మెడిసిన్) వంటి ఎమర్జెన్సీ వాహనాలను మాత్రమే అనుమతించాలని, సాధారణ వాహన రాకపోకలను నియంత్రించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ: జలాశయాల నుంచి దిగువకు నీటిని విడుదల చేసే ముందే లోతట్టు ప్రాంత గ్రామాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలి." "దిగువ ప్రాంత పోలీస్ స్టేషన్ల ఎస్హెచ్ఓలను వ్యక్తిగతంగా అప్రమత్తం చేసి, నిరంతరం అప్రమత్తంగా ఉంచాలి.వరద ఉధృతి తగ్గేవరకు ప్రజలు, రైతులు వాగులు, వంకలు, నదులు దాటకూడదు. చేపల వేట వంటి ప్రమాదకర పనులకు ఎవరూ వెళ్లరాదు". "వంతెనలు, కాజ్‌వేలపై నీరు ప్రవహిస్తున్నప్పుడు ద్విచక్ర వాహనాలు గానీ, ఇతర వాహనాలతో గానీ రోడ్లు దాటే ప్రయత్నం చేయవద్దు". "ప్రజల అత్యవసర సహాయం, రక్షణ చర్యల నిమిత్తం బుచ్చయ్యపేట తదితర ప్రాంతాలకు అదనపు పోలీసు బలగాలతో పాటు ఎస్డీఆర్ఎఫ్ , ఎన్డీఆర్ఎఫ్ (చీన=ళీ) బృందాల సేవలను సిద్ధంగా ఉంచడం జరిగింది". ఈ తనిఖీలలో జిల్లా ఎస్పీతో పాటు అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ పి.వి.వి.నరసింహారావు, ఎస్.బి సిఐ బాల సూర్యారావు, అనకాపల్లి రూరల్ సిఐ అశోక్ కుమార్, బుచ్చయ్యపేట సిఐ కోటేశ్వరరావు, ఎస్సైలు మనోజ్ కుమార్, రవికుమార్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఖండ్రిగ పేట పాఠశాలకు మరో ఉపాధ్యాయుడిని కేటాయించాలి



ఆలమూరు , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): ఆలమూరులోని ఖండ్రిగపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు మరో ఉపాధ్యాయుడిని కేటాయించాలని కోరుతూ పాఠశాల సభ్యుడు గుత్తుల కిరణ్ మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ1 బి.అప్పాజీ కి వినతిపత్రం అందజేశారు.పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పిల్లి రాంబాబు ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడంతో విద్యార్థుల బోధనకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో 33 మంది విద్యార్థులు చదువుతున్నారని, వారి విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా తక్షణమే మరో ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. మండలంలోని కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తి ఆధారంగా అదనపు ఉపాధ్యాయులు ఉన్నట్లు తెలిసిందని పేర్కొన్నారు. అటువంటి పాఠశాలల నుంచి ఒక ఉపాధ్యాయుడిని ఖండ్రిగపేట పాఠశాలకు కేటాయిస్తే విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి తక్షణమే స్పందించి, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయుడిని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని గుత్తుల కిరణ్ వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

ఓటర్ల జాబితాలపై స్వతంత్ర విచారణ జరపాలి : బోడా వెంకట్



రాజమహేంద్రవరం , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): 'ఓటు బచావో.. దేశ్ బచావో' నినాదంతో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం చేస్తోందని పిసిసి పరిశీలకుడు కిరణ్,డిసిసి అధ్యక్షుడు బోడా వెంకట్ తెలిపారు.రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఏఐసీసీ దేశవ్యాప్తం గా 200 మంది పరిశీలకులను నియమించగా, తూర్పుగోదావరి జిల్లాకు కర్ణాటకకు చెందిన కిరణ్‌ను పరిశీలకుడిగా నియమించినట్లు బోడా వెంకట్ వెల్లడించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్ల తొలగిం పులు, అనుమానాస్పద చేర్పులు జరుగుతున్నా యంటూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తోందని తెలి పారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ అంశాన్ని జాతీయ స్థాయిలో ప్రస్తావిస్తున్నారని చెప్పారు. ఓటర్ల జాబితాల సవరణలో పారదర్శకత, ఎన్నికల సంఘం జవాబు దారీతనం అవసరమని పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీ ఐదు ప్రధాన డిమాండ్లను ముందుకు తెచ్చిందని నాయకులు తెలిపారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేసి ముసాయిదా ఓటర్ల జాబితాల్లో పేర్లు తొలగించబడినట్లు చెబుతున్న సుమారు 13 కోట్ల మంది ఓటర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై స్వతంత్రంగా, నిర్ణీత కాలపరిమితిలో విచారణ జరపాలని, పేర్లు తొలగించడానికి లేదా కొత్తగా చేర్చడానికి గల కారణాలను తెలుసుకునేలా రాజకీయ పార్టీలకు ఉపయోగపడే డిజిటల్ డేటాను అందించాలని కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామక విధానాన్ని సమీక్షించి ఎన్నికల సంఘం స్వతంత్రతను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు.రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తదితర సీనియర్ నాయకులు పార్లమెంట్‌లోనూ, ఢిల్లీలోనూ ఈ అంశంపై పోరాటం కొనసాగిస్తున్నారని కిరణ్ తెలిపారు.

ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఉద్యమాన్ని రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలకు విస్తరించనున్నట్లు వెల్లడించారు. ప్రతి పోలింగ్ బూత్, పంచాయతీ, వార్డు స్థాయిలో ఓటర్ల జాబితాలను పరిశీలించేందుకు 'ఓటు రక్షక్' కార్యకర్తలు, బూత్ స్థాయి ఏజెంట్లను రంగంలోకి దించుతామని చెప్పారు. ఓటర్ల పేర్ల తొలగింపులు, చేర్పుల్లో గుర్తించిన వ్యత్యాసాలను నమోదు చేసి పీసీసీ అధ్యక్షుడికి నివేదిస్తామని, బాధిత ఓటర్లకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కొవ్వూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఫసీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గట్టిన పతారకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పట్నాల శ్రీనివాస్, గోపాలపురం నియోజకవర్గ నాయకుడు జూస్తి సతీష్ బాబు, రాజమహేంద్రవరం నాయకుడు కొవ్వూరు శ్రీనివాస్, రాజానగరం నాయకుడు డాక్టర్ వడియార్ శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు లీలావతి, పీసీసీ సభ్యుడు చింతాడి వెంకటేశ్వరరావు, ఎస్సీ నాయకుడు పత్తిపాటి చంద్రరావు, జెడ్పీటీసీ అభ్యర్థి కొండా శ్రీను, శ్రీమన్నారాయణ, కొవ్వూరు టౌన్ ప్రెసిడెంట్ బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ మండలంలో ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థుల జాబితా విడుదల

గొలుగొండ , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): గొలుగొండ మండలం లో ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థుల జాబితా విడుదల. ఏ ఎల్ పురం 1సెగ్మెంట్ పెదపూడి పాప టిడిపి పెదపూడి శివ సత్యనారాయణ వైసిపి , ఏ ఎల్ పురం 2 సెగ్మెంట్ యర్రంశెట్టి వెంకట కనక లక్ష్మి టిడిపి, లోచల సుజాత వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , ఏ ఎల్ పురం 3 సెగ్మెంట్ చిటికెల తారక వేణు గోపాల్ టిడిపి , పోలిరెడ్డి గోవింద వైయస్సార్ కాంగ్రెసు పార్టీ పాతకృష్ణా దేవిపేట దుంపలాపూడి భవానీ జనసేన పార్టీ పసగడుగుల దేవి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , లింగంపేట సెగ్మెంట్ వంతు సత్యవతి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , మరిశా (సెగ్గె)జగదాంబ జనసేన పార్టీ , చోద్యం సెగ్మెంట్ దేవాడ శేషు తెలుగుదేశం పార్టీ , నల్లబెల్లి శ్రీనివాసరావు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , కొత్తమల్లంపేట సెగ్మెంట్ , బొడ్డు సీత వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , బొడ్డు రమణి తెలుగుదేశం పార్టీ , గొలుగొండ సెగ్మెంట్ కసిపల్లి అప్పారావు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , గాదె నాగ వెంకట లక్ష్మీ బీజేపీ , జోగంపేట సెగ్మెంట్ గుడివాడ రామకృష్ణ టిడిపి , వేచలపు శ్రీను వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , పాతమల్లం పేట సెగ్మెంట్ , మాకిరెడ్డి విజయలక్ష్మి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , భీమిరెడ్డి శ్రీ లక్ష్మీ టిడిపి , చీడిగుమ్మ సెగ్మెంట్ కామిరెడ్డి రామకృష్ణ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , సుర్ల రాజు బాబు టిడిపి , గుండుపాల సెగ్మెంట్ కొరుప్రోలు నూకరత్నం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , మాకిరెడ్డి నాగమణి టిడిపి , కొత్త ఎల్లవరం సెగ్మెంట్ కొల్లు గోవిందరావు టిడిపి,శెట్టి పెద పైడియ్య వైయస్సా ర్ కాంగ్రెసు పార్టీ, పాకలపాడు సెగ్మెంట్ మూకల వెంకట లక్ష్మీ టిడిపి , మార్పు సమదర్శిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ , ఏటిగైరంపేట సెగ్మెంట్ కోదురు పాంచాలి టిడిపి , బండి కార్తిక్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ , పాటుకూరు పార్వతి సిపిఐ గొలుగొండ జెడ్పీటీసీ అభ్యర్థులు గోర చంద్రశేఖర్ టిడిపి జెడ్పీటీసీ , మదాల ప్రవీణ్ కుమార్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే

లావేరు , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): అర్నబ్ తుఫాన్ కారణంగా ఎచ్చెర్ల స్థానిక ప్రజానీకం అందరు కూడా అప్రమత్తంగా ఉండాలని ఒక ప్రకటనలో తెలిపారు సే విధంగా ప్రజలందరూ కూడా జాగ్రత్తతో వృద్ధులు పిల్లలు అందరు కూడా అత్యవసర పరిస్థితుల్లో తప్ప మిగతా సమయంలో బయటికి రాకూడదని చెప్పారు మీరు జాగ్రత్తతో ఆహార పదార్థాలు మంచినీరు అవసరమైన వారు మందు బిల్లలు జాగ్రత్తగా నిల్వ ఉంచుకోవాలని తెలిపారు 27 28 తేదీల్లో బలంగా తుఫాను ప్రభావం ఉంటుందని చెప్పారు ఎవరు కూడా బహిరంగ ప్రదేశాల్లో తిరగకుండా జాగ్రత్త పడాలని తెలిపారు ముఖ్యంగా రైతులు పొలాలకు వెళ్ళేటప్పుడు గాలికి విద్యుత్ తీగలు తెగిపోవడం జరుగుతుంది అవి కుమ్మకుండా రైతులు జాగ్రత్త వహించాలని కోరారు సంబంధిత అధికారులు తుఫాను హెచ్చరికలను ఎప్పటికప్పుడు ప్రజలకు మెసేజ్ ద్వారా అందించడం జరుగుతుందని సూచించారు సముద్ర తీరాన మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లో వేటకు వెళ్లకుండా రెండు రోజులు జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు అవసరమైతే వారికి ఎటువంటి సహాయం కావాలన్నది అధికారులను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే అడిగి తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు

కవిటిలో ఎన్నికల బరిలో 51 మంది అభ్యర్థులు

కవిటి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కవిటి మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. ఈ ప్రక్రియ అనంతరం ఎన్నికల బరిలో మిగిలిన అభ్యర్థుల వివరాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి సీహెచ్ చంద్రశేఖరరావు వెల్లడించారు. మొత్తం 119 నామినేషన్లు దాఖలు కాగా, 62 ఉపసంహరణలు నమోదయ్యాయని తెలిపారు. ఆరు డబుల్ నామినేషన్లు ఉండగా, చివరికి 51 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు వివరించారు.

టీడీపీ నుంచి 17 మంది.. జనసేన నుంచి నలుగురు.

కవిటి మండలంలోని 22 ఎంపీటీసీ స్థానాలకు కూటమి తరఫున టీడీపీ 17 స్థానాల్లో, జనసేన నాలుగు స్థానాల్లో, బీజేపీ ఒక స్థానంలో అభ్యర్థులను నిలిపింది. మరోవైపు వైఎస్సార్‌సీపీ మొత్తం 22 స్థానాల్లో పోటీ చేస్తోంది. వీరితోపాటు ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. దీంతో మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంపీటీసీ ఎన్నికల పోటీకి రంగం సిద్ధమైంది.

కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా పొందల కృష్ణారావు

జడ్పీటీసీ స్థానానికి కూటమి తరఫున టీడీపీ అభ్యర్థి పొందల కృష్ణారావు పోటీ చేయనున్నారు. జనసేన అభ్యర్థి లోళ్ల రాజేష్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో జడ్పీటీసీ స్థానంలో కూటమి తరఫున పొందల కృష్ణారావు బరిలో నిలిచారు.

రజనీ కుమార్ దలైకి బీ-ఫారం

వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థి రజనీ కుమార్ దలైకి సీనియర్ నాయకుడు ధర్మాన ప్రసాదరావు బీ-ఫారం అందజేశారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగియడంతో అభ్యర్థులు ప్రచారంపై దృష్టి సారించనున్నారు.

విద్యుత్ సరఫరాపై ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



అనకాపల్లి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): కొత్తూరు మండలంలో ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ లతో కలిసి కొత్తూరు మండల పరిధిలో విద్యుత్ సరఫరా సబ్‌స్టేషన్ల పనితీరు మరియు విద్యుత్ వినియోగ పై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తూరు మండలంలో విద్యుత్ లో-వోల్టేజీ సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి, వెంటనే నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. తుఫాను సమయంలో ఈదురుగాలులు, వర్షాల వల్ల విద్యుత్ ఆటంకాలు కలగకుండా విద్యుత్ పోల్స్ పడిపోయిన చోట పునరుద్ధరించాలని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను మార్పిడి చేసే ప్రక్రియను త్వరితగతిని పూర్తి చేయాలని చెప్పారు. ప్రమాదకరంగా వంగిన స్తంభాలు లేదా లూజ్ వైర్లను వెంటనే సరిచేయాలని సంబంధిత ఇంజనీర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో పాటు జాయింట్ కలెక్టర్ సూర్య మాన్ పటేల్ మరియు సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ అధికారి మరియు పలువురు సిబ్బంది పాల్గొనడం అయినది.

విశాఖ భవిష్యత్తు కోసం వరుదు కళ్యాణిని గెలిపించాలి

విశాఖపట్నం , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): విశాఖ నగర ప్రతిష్ఠను, ప్రజల ఆస్తులను, భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ బుధవారం మధ్యాహ్నం, విశాఖపట్నంలో వైయస్సార్సీపి మేయర్ అభ్యర్థి వరుదు కళ్యాణి గెలుపు కోసం ప్రచార యాత్రలో అన్నారు. నగరంలో భూ ఆక్రమణలు, పారిశ్రామిక అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పన, ప్రభుత్వ అప్పులు తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. విశాఖపట్నం కార్పొరేషన్ భవిష్యత్తుపై ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని పేర్కొన్న బి.వి.రామ్, నగర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతినేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. విశాఖను కాపాడుకునేందుకు ప్రజలు, ముఖ్యంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువతకు ఉపాధి కల్పించే విషయంలో ప్రభుత్వం మరింత చొరవ చూపాలని ఆయన సూచించారు. యువతకు తక్కువ వడ్డీతో రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే అవకాశం ఉన్నప్పటికీ ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. మరోవైపు, బయటి పారిశ్రామిక సంస్థలకు భూములను అతి తక్కువ ధరలకు కేటాయించడం వల్ల రాష్ట్రానికి ఎంత ప్రయోజనం చేకూరుతోందో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గత రెండేళ్లలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించిన ఆయన, శంకుస్థాపనలు చేయడం మాత్రమే అభివృద్ధి కాదని వ్యాఖ్యానించారు. ప్రారంభించిన ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తవుతాయి? వాటి ద్వారా ప్రజలకు ఎప్పుడు ప్రయోజనం కలుగుతుంది? అనే అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో సంపద సృష్టిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేర్చిందో సమాధానం చెప్పాలని బి.వి.రామ్ అన్నారు.

దేవరాపల్లి మండలంలో 17 ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థుల జాబితా విడుదల



దేవరాపల్లి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): దేవరాపల్లి మండల పరిధిలోని 17 ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థుల తుది జాబితా విడుదలైంది.1. ఎ.కొత్తపల్లి: లక్కరాజు కుమారి (టీడీపీ – సైకిల్), చింతల బుల్లి లక్ష్మి (వైసీపీ – ఫ్యాన్) 2. చింతలపూడి: శెట్టి అప్పలకొండ (టీడీపీ – సైకిల్), గురునాధు మహేశ్వరరావు (వైసీపీ – ఫ్యాన్), మొలగుమ్ము ఎర్నాయుడు (సీపీఎం) 3. దేవరాపల్లి-I: రాజు దీవి (టీడీపీ – సైకిల్), వరదపురెడ్డి వెంకటలక్ష్మి (వైసీపీ – ఫ్యాన్) 4. దేవరాపల్లి-II: సన్యాసిరావు పొట్టేల (టీడీపీ – సైకిల్), సన్యాసిరాజు కాటపల్లి (వైసీపీ – ఫ్యాన్) 5. గరిసింగి: పోడెల అప్పన్నదొర (టీడీపీ – సైకిల్), అన్నపూర్ణ పోడెల (వైసీపీ – ఫ్యాన్) 6. కలిగొట్ల: కొమర బాబురావు (టీడీపీ – సైకిల్), బూరే బాబురావు (వైసీపీ – ఫ్యాన్) 7. కాశీపురం: చిటిమ రెడ్డి సత్యవేణి (టీడీపీ – సైకిల్), దాసరి గోపి (వైసీపీ – ఫ్యాన్), పరవాడ రవి, మతల రాజాబాబు (స్వతంత్రులు) 8. కొత్తపెంట: బర్ల సింహాచలం నాయుడు (టీడీపీ – సైకిల్), రెడ్డి దొరబాబు (వైసీపీ – ఫ్యాన్) 9. ఎం.ఆలమంద: నెక్కెళ్ళ చెల్లమ్మ (టీడీపీ – సైకిల్), దాడి లత (వైసీపీ – ఫ్యాన్), పెద్దాడ అమని (స్వతంత్ర) 10. మామిడిపల్లి: పోతల ప్రకాశం (టీడీపీ – సైకిల్), యలమంచిలి సత్యవతి (వైసీపీ – ఫ్యాన్) 11. మారేపల్లి: అల్లు సరోజ (టీడీపీ – సైకిల్), అప్పగడ్డ అనురాధ (వైసీపీ – ఫ్యాన్) 12. ముసిడిపల్లి: సోమి రెడ్డి గోవింద (టీడీపీ – సైకిల్), గంగ భవాని పోతల (వైసీపీ – ఫ్యాన్) 13. పెదదంపల్లి: చేదలపు నాగసత్య వేణి (టీడీపీ – సైకిల్), లొంగలి నారాయణమ్మ (వైసీపీ – ఫ్యాన్) 14. రైవాడ: చల్లా కృష్ణవేణి (టీడీపీ – సైకిల్), సాయి దాలిబోయిన (వైసీపీ – ఫ్యాన్) 15. తెనుగుపూడి: విస్సరపు మహేష్ (జనసేన – గ్లాసు), కాట పాము వెంకట సత్యనారాయణ (వైసీపీ – ఫ్యాన్) 16. వాకపల్లి: ద్వారపురెడ్డి రాజ్యలక్ష్మి (టీడీపీ – సైకిల్), బుగత రాజేశ్వరి (వైసీపీ – ఫ్యాన్) 17. వేచలం: వేచలపు శాంతి (టీడీపీ – సైకిల్), వేచలపు సత్యవతి (వైసీపీ – ఫ్యాన్)

బ్లాస్ట్ బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం



పాడేరు , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పినకోట పంచాయతీ పరిధిలో రహదారి నిర్మాణ పనుల సందర్భంగా జరిగిన బ్లాస్ట్ ఘటనలో బాధిత కుటుంబాలకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా అండగా నిలిచి తక్షణ సహాయం అందించింది. ఘటనలో మృతి చెందిన ఏడుగురి కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి మొత్తం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, ఇళ్లు దెబ్బతిన్న వారికి కూడా సహాయక చర్యలు చేపట్టారు.

మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం

బ్లాస్ట్ ఘటనలో మృతి చెందిన ఏడుగురి కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఇందులో రూ. 50,000 నగదు రూపంలో, రూ. 4,50,000 చెక్కు రూపంలో కాంట్రాక్టర్ తరఫున అందజేశారు. బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించి, ఈ క్లిష్ట సమయంలో వారికి అండగా నిలిచేందుకు చర్యలు చేపట్టారు.

దెబ్బతిన్న ఇళ్లకు తక్షణ సహాయం

బ్లాస్ట్ ఘటన కారణంగా ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు తక్షణ సహాయం అందించారు. దెబ్బతిన్న ప్రతి ఇంటికి రూ. 10,000 చొప్పున నగదు సహాయం అందించడంతో పాటు, తాత్కాలిక రక్షణ కోసం సంబంధిత శాఖ ద్వారా టార్పాలిన్లు పంపిణీ చేశారు.

పక్కా ఇళ్ల మంజూరుకు సిఫార్సు

ఇళ్లు దెబ్బతిని ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. అర్హులైన బాధిత కుటుంబాలకు పక్కా ప్రభుత్వ గృహాలు మంజూరు చేసేందుకు సంబంధిత అధికారులకు సిఫార్సు చేయనున్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు, వారి పునరావాసానికి అవసరమైన చర్యలు చేపట్టడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. బాధితులు ఇబ్బందులు పడకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

అనకాపల్లి జాతీయ రహదారిపై కూలిన భారీ వృక్షం

20 నిమిషాల్లోనే తొలగించి ట్రాఫిక్ పునరుద్ధరించిన యంత్రాంగం



అనకాపల్లి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): అనకాపల్లి జాతీయ రహదారిపై డైట్ ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలో ఒక భారీ వృక్షం అకస్మాత్తుగా రహదారికి అడ్డంగా కూలిపడింది. దీంతో హైవేపై వాహనాల రాకపోకలు స్తంభించి తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.ఈ సమాచారం అందిన వెంటనే జిల్లా అధికార యంత్రాంగం అత్యంత వేగంగా స్పందించింది. జోనల్ కమిషనర్ శ్రీ చక్రవర్తి, తహసీల్దార్ ఆనందరావు, అనకాపల్లి ట్రాఫిక్ సీఐ నాగేశ్వరరావు, అనకాపల్లి టౌన్ సీఐ ప్రేమకుమార్ తమ సిబ్బందితో కలిసి హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయం తో ఆధునిక పరికరాలను ఉపయోగించి సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కేవలం 20 నిమిషాల వ్యవధిలోనే రోడ్డుకు అడ్డంగా పడిన భారీ వృక్షాన్ని పూర్తిగా తొలగించి, మార్గాన్ని సుగమం చేశారు. అనంతరం ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి వాహనాల రాకపోకలను యథావిధిగా పునరుద్ధరించారు. ప్రయాణికులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలగకుండా తక్షణమే స్పందించి, రికార్డు సమయంలో మార్గాన్ని క్లియర్ చేసిన అధికారులు, సిబ్బంది సమన్వయాన్ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. విపత్తులు, అత్యవసర సమయాల్లో అధికారులు ఇలాగే అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు.

అర్నాబ్ తుఫాను వరద నీటిని పరిశీలించిన కలెక్టర్



అనకాపల్లి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): అర్నాబ్ తుఫాన్ కారణముగా గంధవరం పరిసర ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్డుపై నిలిచిపోయిన వర్షపు నీటిని బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహించారు?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ: అర్నాబ్ తుఫాను కారణంగా కురిసిన వరద నీరు మెయిన్ రోడ్డుపై నిల్వ ఉండకుండా వెంటనే నిష్క్రమణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ?"నీరు నిలిచిన ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా ముందస్తు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి."?"ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు గంటలు 24లి7 అందుబాటులో ఉండి సహాయక చర్యలు అందించాలని."?రోడ్లపై గుంతలు పడిన చోట తాత్కాలిక మరమ్మతులు చేపట్టి, వర్షాలు తగ్గగానే శాశ్వత పరిష్కార మార్గాలు అన్వేషించాలని సంబం ధిత ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ తో పాటు ఇంచార్జ్ ఆర్డిఓ శ్రీనివాస్ మరియు స్థానిక తహశీల్దార్, ఎంపీడీఓ, ఆర్‌అండ్‌బి ఇంజనీర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రావుల గణేష్ రాజా



జగ్గంపేట , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా జగ్గంపేట మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి రావుల గణేష్ రాజా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను, స్థానికులను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగన్‌న్న ప్రభుత్వంలో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాయని ఆయన తెలిపారు. అవ్వాతాతలు, మహిళలు కూడా పెద్ద ఎత్తున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని, రాబోయే రోజుల్లో జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి మీరంతా కష్టపడాలని మనస్ఫూర్తిగా కోరారు. జడ్పిటిసి,ఎంపీటీసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని, అదేవిధంగా ఇక్కడ ఎంపీటీసీగా పోటీ చేస్తున్న అభ్యర్థికి కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

ద్విచక్ర వాహనం పై నుంచి పడి గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి



విశాఖపట్నం , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): విశాఖపట్నం నగరంలోని ఎం.వి.పి. పోలీస్ స్టేషన్ పరిధిలో గల హెచ్.బి. కాలనీ, సింహాద్రి పురం, ఎల్ఐసీ అపార్ట్‌మెంట్స్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రం గా గాయ పడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిం ది. మృతురాలి భర్త బేవర గోవింద్ తెలిపిన వివరాల ప్రకారం, ఆయన భార్య బేవర అలివేలు (45) సింహాద్రి పురం, హెచ్.బి. కాలనీలో నివాసం ఉంటూ ఎల్ఐసీ అపార్ట్‌మెం ట్స్‌లోని ఒక ఇంట్లో వంట మనిషిగా పనిచేస్తు న్నారు. ఈ నెల 26.న ఉదయం ఆమె యథా విధిగా పనికి వెళ్లారు. మధ్యాహ్నం పని ముగిం చుకొని ఇంటికి తిరిగి వెళ్లేందుకు ఎల్ఐసీ అపార్ట్‌మెంట్స్ బయటకు వచ్చి, తనకు తెలిసిన వ్యక్తి అయిన కల్లా వెంకటేష్ నడుపుతున్న AP40‡J 1406 నంబరు గల టీవీఎస్ ఎక్స్ఎల్-100 ద్విచక్ర వాహనంపై ఎక్కారు. వాహనదారుడు అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపడం వల్ల అలివేలు వాహనం పై నుంచి రోడ్డుపై పడిపోయి, తల వెనుక భాగంలో తీవ్ర రక్తగాయమైందని ఆమె భర్త ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)కు తరలించారు. అయితే చికిత్స పొందుతూ 27.10.2026న మధ్యాహ్నం 02:41 గంటలకు అలివేలు మృతి చెందారు. మృతురాలి భర్త బేవర గోవింద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఎం.వి.పి. పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.ఎన్.ఎస్.వి. ప్రసాద్ సెక్షన్ 106(1) బి.ఎన్.ఎస్. కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు తదుపరి దర్యా ప్తును ఏ.ఎస్.ఐ. ఎస్. ఆదిరాజు చేపట్టారు.

అందరూ కలిసికట్టుగా పార్టీ విజయం కోసం కృషి చేయాలి : సత్తి సూర్యనారాయణ రెడ్డి



అనపర్తి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త) : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అనపర్తి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న రెబల్స్ రగడ సర్దుమణి గింది. నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అనపర్తిలో బిక్కవోలు మండల యువజన విభాగం మాజీ అధ్యక్షులు గువ్వల సత్తిరెడ్డి తదితరులతో జరిపిన చర్చలు ఫలించాయి. దీంతో పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా రెబల్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేసిన పలువురు నేతలు తమ నామినేషన్లను ఉపసంహరిం చుకున్నా రు. నామినేషన్లు ఉపసంహరించు కున్న వారిలో పల్లి రాజశేఖర్, నరాలశెట్టి నాని, బొబ్బిలి శ్రీనివాస్, దుళ్ళ జీవన్ కుమార్, మెడిశెట్టి సతీష్ ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నత్తి నూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో ఎలాంటి విభేదాలకు తావు లేకుండా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా, సమిష్టిగా కృషి చేయాలని సూచిం చారు.ఈ సమావేశంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు జంగా వీర వెంకట సుబ్బారెడ్డి,సబ్బెళ్ల కృష్ణారెడ్డి, యువజన విభాగం నాయకులు తొండపు సాయిరాం, మానుకొండ రాజా తదితరులు పాల్గొన్నారు. రెబల్స్ వెనక్కి తగ్గడంతో వైసిపి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

భారీ వర్షాల నేపథ్యంలో అల్లూరి జిల్లా వ్యాప్తంగా 24 గంటలూ పనిచేసే ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు



పాడేరు , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 27 నుంచి 29వ తేదీ వరకు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యం లో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందిం చేందుకు జిల్లా కలెక్టరేట్‌తో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లో 24 గంటలూ పనిచేసే ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ టి. నిషాంతి, ఐ.ఏ.ఎస్. తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, రహదారులు తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయం తో పనిచేయాలని సూచించారు. కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్‌ను జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రోనంకి కుర్మనాథ్, ఐ.ఏ.ఎస్., సబ్ కలెక్టర్ కె. చరణ్జీవి నాగ వెంకట సాహిత్ సందర్శించి, అక్కడ చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ జి. జయకృష్ణతో పాటు విధుల్లో ఉన్న సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులు, క్షేత్రస్థాయి నుంచి అందుతున్న సమాచారం, అత్యవసర ఫిర్యాదులు, సహాయక చర్యలపై నిరం తరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. జిల్లాలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అరకు వ్యాలీ, చింతపల్లి ప్రాంతాల్లో ఒక్కొక్కటి చొప్పున రెండు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచినట్లు నబ్ కలెక్టర్ వివరించారు. కలెక్టరేట్ 24 గంటల కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు ప్రజలు భారీ వర్షాలు, రహదారులపై చెట్లు పడిపోవడం, కొండచరియలు విరిగివడటం, వరదలు, ఇతర అత్యవసర పరిస్థితులకు సంబంధించిన సమాచారాన్ని కింది నంబర్లకు తెలియజేయవచ్చు. ల్యాండ్‌లైన్: 08935-293448 మొబైల్: 9281856953 ప్రజల నుంచి అందే సమాచారాన్ని సంబంధిత అధికారులకు చేరవేసి, తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు కంట్రోల్ రూమ్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటారు. జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ -- షిఫ్టుల వారీగా విధుల నిర్వహణ కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌లో నిరంతర పర్యవేక్షణ కోనం అధికారులను షిఫ్టుల వారీగా నియమించారు. 27.10.2026 -- ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఎం. అర్జున్, సీనియర్ అసిస్టెంట్ -- 9391319286 ఎల్. చక్రధర్, జూనియర్ అసిస్టెంట్ -- 70952 39800 27.10. 2026 -- రాత్రి 8 గంటల నుంచి 28.10.2026 ఉదయం 8 గంటల వరకు ఎస్. రామచందర్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ -- 8330952115 ఎస్. వెంకట బాబు, టైపిస్ట్ -- 7382323241 28.10.2026 -- ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఎస్. వనంతరావు, సీనియర్ అసిస్టెంట్ -- 9493415670 ఎస్. దిలీప్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ -- 798130 1820 28.10.2026 -- రాత్రి 8 గంటల నుంచి 29.10.2026 ఉదయం 8 గంటల వరకు బి.వి. గిరి ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ -- 9494162450 కె. దినేష్ కుమార్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ -- 9440603641 29.10.2026 -- ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పి. కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ -- 9494372648 పి. సత్యారావు, సీనియర్ అసిస్టెంట్ -- 9014350957 29.10.2026 -- రాత్రి 8 గంటల నుంచి 30.10.2026 ఉదయం 8 గంటల వరకు ఐ.వి.జి. రాజేష్, జూనియర్ అసిస్టెంట్ -- 9121413829 మండలాల వారీగా కంట్రోల్ రూమ్ బాధ్యతలు మండల స్థాయి కంట్రోల్ రూమ్‌ల పర్యవేక్షణ బాధ్యతలను డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, అల్లూరి జిల్లా నిర్వహిస్తారు. పర్యవేక్షణ అధికారి: డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, అల్లూరి జిల్లా చరవాణి: 9491030588 మండలాల వారీగా నియమించిన అధికారులు, వారి సంప్రదింపు నంబర్లు: అనంతగిరి: కె. శ్రీరామచంద్రమూర్తి, డీఆర్‌డీఏ -- 7680089340 అరకు వ్యాలీ: జె. నీలకంఠం, సీసీ, డీఆర్‌డీఏ -- 7013438379 చింతపల్లి: బి. కృష్ణారావు, సీసీ, డీఆర్‌డీఏ -- 8500358601 డుంబ్రిగుడ: జె. పూర్ణిమ, మహిళా పోలీస్, ఎస్‌జీఎస్ డబ్ల్యూ -- 8331845469 జి. మాడుగుల: ఎస్. శ్రీనివాసరావు, అడ్మిన్, డీఆర్‌డీఏ -- 9100067058 జి.కె. వీధి: కె. నిర్మలకుమారి, మహిళా పోలీస్, ఎస్‌జీఎస్‌డబ్ల్యూ -- 9642697944 హుకుంపేట: కె. పైడిరాజు, డీవైఎస్ఓ, పోలీస్ -- 9492519776 కొయ్యూరు: ఆర్. రామ్మూర్తి, ఆర్ఎస్‌డీటీ, రెవెన్యూ -- 9441216405 ముంచంగి పుట్టు: జి. హరికృష్ణ, సీనియర్ అసిస్టెంట్, రెవెన్యూ -- 9492453522 పాడేరు: సీహెచ్. అర్చన ప్రియ, టైపిస్ట్, రెవెన్యూ -- 8500176328 పెదబయలు: లక్ష్మీయ్య, మండల్ తహశీల్దార్, పెదబయలు మండల కంట్రోల్ రూమ్ అధికారికి సంబంధించిన ఫోన్ 8991122383 నంబర్‌ను సంబంధిత అధికారులు ధృవీకరించి అందుబాటులో ఉంచాల్సి ఉంది.

రహదారుల పునరుద్ధరణకు తక్షణ చర్యలు

భారీ వర్షాల కారణంగా రహదారులు దెబ్బతిన్నా, రాకపోకలకు అంతరాయం కలిగినా, కొండచరియలు విరిగిపడినా సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి. ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజలు ప్రయాణించకుండా తగిన హెచ్చరికలు జారీ చేయాలి. అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలి.

పునరావాస కేంద్రాలు, వైద్య సేవలు సిద్ధంగా ఉంచాలి

వర్షాల కారణంగా ముంపు లేదా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాల ప్రజలను అవసరమైనప్పుడు సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తాత్కాలిక పునరావాస కేంద్రాలను సిద్ధంగా ఉంచాలి. బాధితులకు తాగునీరు, ఆహారం, అవసరమైన మందులు, పాముకాటు నివారణకు ఉపయోగించే మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. మండల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలి. ప్రజల నుంచి అందే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి అవసరమైన సహాయాన్ని అందించాలి.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాల సమయంలో ప్రజలు చెరువులు, వాగులు, వంకలు, కల్వర్టులు, నీరు ప్రవహించే రహదారులను దాటేందుకు ప్రయత్నించకూడదు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలు, దెబ్బతిన్న రహదారులకు దూరంగా ఉండాలి. అధికారులు సూచించిన భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలి. సోషల్ మీడియాలో ప్రచారమయ్యే ధృవీకరించని వార్తలు, పుకార్లను నమ్మవద్దని, ప్రభుత్వ అధికారిక వర్గాలు జారీ చేసే హెచ్చరికలు, సూచనలను మాత్రమే అనుసరించాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్లు 08935-293448 లేదా 9281856953కు ఫోన్ చేసి సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల పరిశీలకురాలి తనిఖీలు



ఆలమూరు , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆలమూరు మండలంలోని హైపర్ సెన్సిటివ్ (అత్యంత సున్నితమైన) పోలింగ్ కేంద్రాలను జనరల్ అబ్జర్వర్, ఐఏఎస్ అధికారి పుప్పాల ప్రశాంతి సందర్శించి, ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లు, ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఆమె అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.అనంతరం పరిశీలకురాలు పుప్పాల ప్రశాంతి మాట్లాడుతూ.. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అత్యంత సున్నితమైన కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పూర్తి చేసేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు, ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, సమస్యాత్మక పరిస్థితులు తలెత్తకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.ఎన్నికల విధుల నిర్వహణలో ఎటువంటి లోపాలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి. లక్ష్మీ ప్రత్యూష, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి (ఎంపీడీవో) ఏ. రాజు, తహసీల్దార్ కందుల కుశరాజు, ఆలమూరు ఎస్సై జి. నరేష్‌తో పాటు పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అనపర్తి కొత్తూరు జగనన్న కాలనీలో పోలీసుల 'కార్డన్ సెర్చ్'



అనపర్తి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అనపర్తి నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. ఎన్నికల సమయం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిగేలా చూసేందు కు మంగళవారం అనపర్తి కొత్తూరు జగనన్న కాలనీలో పోలీసులు భారీ 'కార్డన్ సెర్చ్' నిర్వహించారు. రాజ మహేం ద్రవరం ఈస్ట్ జోన్ డిఎస్పి బి.విద్య ఆధ్వర్యంలో ఈ ఆకస్మిక తనిఖీలు జరిగాయి. అనపర్తి సీఐ సుమంత్, ఎస్సై వినయ్ ప్రతాప్‌లతో పాటు మొత్తం 45 మంది పోలీసు సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కాలనీలోని ప్రతి ఇంటిని జల్లెడ పట్టారు. ఎన్నికల వేళ అపరిచిత వ్యక్తులు, అనుమా నితులు కాలనీల్లో ఆశ్రయం పొందకుండా ఉండేందుకు ఇళ్లలో సమగ్రంగా సోదాలు చేసి, స్థానికుల వివరాలను సేకరించారు.ఈ తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేకుండా అనుమా నాస్పదంగా తిరుగుతున్న 22 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి విద్య మాట్లాడు తూ.. ఎన్నికల వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించే వారిపై, అల్లర్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉ ంటాయని, ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు.

కాకినాడ మేయర్ సీటు చేనేత వర్గాలకు ఇవ్వాలి



కాకినాడ , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): రాష్ట్రంలో సుమారు 40 అసెంబ్లీ నియోజకవర్గాలలో చేనేత సామాజిక వర్గాల ప్రభావం అధికంగా ఉందని వారు వేసిన ఓట్లతో అక్కడి నేతలు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికవుతున్నారని అందువల్ల ఆ స్థానాలు రిజర్వ్ అవ్వడంతో కాకినాడ మేయర్ సీటును చేనేత వర్గానికి కేటాయించాలని చేనేత కులాలకు చెందిన నాయకులు కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా కాకినాడ మేయర్ బీసీ మహిళకు రిజర్వ్ అయినందువల్ల విద్యావంతురాలైన జాగు హారిక అనే యువతికి ఈ మేయర్ సీటును కేటాయించాలని వారు సూచించారు. ఈ సందర్భంగా చేనేత సామాజి వర్గాల నేతలతో కోకనాడ కాస్మోపాలిటన్ క్లబ్లో సమావేశం జరిగింది. అనంతరం చేనేత కులాలకు చెందిన ప్రతినిధులు పప్పు దుర్గా రమేష్, పంపన రామకృష్ణ, పొన్నగంటి సత్యనారాయణలు విలేకరులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో తమకు సామాజిక వర్గం అధికంగా ఓటర్లు ఉన్న మంగళగిరి, పిఠాపురం, ధర్మవరం, ఎమ్మిగనూరు, వెంకటగిరి, చీరాల, మదనపల్లి, రాజమహేంద్రవరంలలో అక్కడ పోటీ చేసిన కూటమి పార్టీల ప్రజాప్రతినిధులను అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. త్యాగాలు చేసిన తమకు న్యాయం చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఆ హామీలో భాగంగా కాకినాడ మేయర్ సీటును ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు వారు చెప్పారు. రాష్ట్రంలో మున్సిపల్ చైర్మన్, మేయర్ సీట్లు రిజర్వ్ కావడంతో సామాజిక వర్గంకు దక్కక పోవడంతో కాకినాడ మేయర్ సీటు ఇవ్వాలని తాము కోరుతున్నట్లు చెప్పారు. మీరు సీటు హారికకి ఇచ్చి తమను గౌరవించాలని రమేష్, రామకృష్ణ, సత్యనారాయణలు ప్రభుత్వం కూటమి ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం హారికను పరిచయం చేశారు. ఈ సమావేశంలో చేనేత నాయకులు నక్కిన విజయలక్ష్మి, కడారి భవాని, బడిగంటి దేవి, వలివెల లక్ష్మి, పచ్చారి నాగేశ్వరరావు, అముజూరి భాస్కర్, వి శివాజీ గణేష్, వంకా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

13 వ వార్డు ఎన్డిఏ అభ్యర్థి ప్రచారము లో బీజేపీ నాయకులు



కడిగిరి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో ఎన్ డి ఏ కూటమి బలపరచిన గర్రె సాయి విజయం కోసం మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భారతీయ జనతా పార్టీ భవనాషి వెంకట రామాంజనేయులు, రాచర్ల కాసులు, టి డి పి నాయకులు పరుచూరి నాగేశ్వర రావు, చాటకొండు ప్రసాద్, గర్రె ప్రసాద్ పాల్గొని చైర్మన్ అభ్యర్థి డాక్టర్ జె వి నారాయణ కమలం గుర్తుకు, టి డి పి సైకిల్ గుర్తు కు ఓటు వేయాలని అఖండ విజయం అందించాలని ఇంటింటి ప్రచారం సుంకమ్మ బజార్, కొప్పు వారి బజార్ ల లో ప్రచారము నిర్వహించడం జరిగింది.

పెద్దాపురంలో 15 మంది ఎంపీటీసీ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేత



పెద్దాపురం , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో జనసేన పార్టీ తరపున ఎంపీటీసీ సభ్యులుగా పోటీ చేస్తున్న 15 మంది అభ్యర్థులకు కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు చేతుల మీదుగా బీ-ఫారాలు అందజేశారు. పెద్దాపురం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో సామర్లకోట, పెద్దాపురం మండలాలకు చెందిన ఎంపీటీసీ అభ్యర్థులకు పార్టీ ఆదేశాల మేరకు గాజు గ్లాస్ గుర్తుపై పోటీ చేసేందుకు బీ-ఫారాలను అందజేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గనాయకత్వం లో పార్టీ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ.. జనసేన పార్టీ ఎక్కడ పోటీ చేసినా ప్రజల పూర్తి మద్దతుతో అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కూటమి బలం మరింత పెరగడం ద్వారా రానున్న రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు అంచెలంచెలుగా ముందుకు సాగుతాయని పేర్కొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజాసేవే లక్ష్యంగా అభ్యర్థులు ముందుకు సాగాలని సూచించారు. కూటమి విజయంతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అర్నబ్ తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు పకడ్బందీ చర్యలు



కాకినాడ , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అర్నబ్ తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. తుఫాన్ ప్రభావిత మండలాల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ముందస్తు చర్యలు, సహాయక కార్యక్రమాలు, పునరావాస కేంద్రాల్లో ఏర్పాట్లపై సమీక్షించారు. కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి అదనపు కమిషనర్ కేతీ సుధాకర్, అర్బన్ తహసీల్దార్ వి. జితేంద్ర, డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాసులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ కేతీ సుధాకర్ మాట్లాడుతూ.. అర్నబ్ తుఫాన్‌ను సమర్థంగా ఎదుర్కొనేందుకు కాకినాడ నగరపాలక సంస్థతో పాటు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టినట్లు వివరించారు. నగరంలోని పునరావాస కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లు, ప్రజలకు అందిస్తున్న సహాయక చర్యలు, ఆయా కేంద్రాల్లో తీసుకున్న జాగ్రత్తలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు. పరిస్థితులకు అనుగుణంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, సెక్రటరీ లక్ష్మి, డిసిపి కెవి కృష్ణారావు,ఈఈ కనకారావు, టీపీఆర్వో సతీష్ బాబు, ఉద్యానవన శాఖ ఏడీ శ్రీనివాసరావు , మేనేజర్ శిరీష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

పోలీసు చెక్‌పోస్టులను తనిఖీ చేసిన ఎస్పీ బిందుమాధవ్

కాకినాడ , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): అర్నాబ్ తుఫాను నేపథ్యంలో ప్రజల భద్రతను పర్యవేక్షించేందుకు కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ సూర్యా రావుపేట, లైట్‌హౌస్, ఎన్టీఆర్ బీచ్, వాకలపూడి, నేమాం ప్రాంతాల్లో పర్యటించి, పరిస్థితులను సమీక్షించారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తుఫాను చెక్‌పోస్టులను స్వయంగా తనిఖీ చేసి, విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తుఫాను ప్రభావంతో చెట్లు కూలిపడిన సందర్భాల్లో వెంటనే స్పందించి, ట్రీ కట్టర్ల సహాయంతో రెవెన్యూ, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుఫాను కారణంగా ఏ ఒక్కరి ప్రాణం కోల్పోకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు అనవసరంగా రోడ్లపైకి రావద్దని, పాల ప్యాకెట్లు, పండ్లు, కూరగాయలు, బియ్యం, పప్పులు తదితర నిత్యావసర సరుకులను ముందుగానే సమకూర్చుకుని నిల్వ చేసుకోవాలని కోరారు. రాత్రి 08.00 గంటల నుండి ఉదయం 05.00 గంటల వరకు ప్రజలు రోడ్లపై తిరగరాదని, షాపులన్నీ రాత్రి 08.00 గంటల లోపు మూసివేయాలని హెచ్చరించారు.

పునరావాస కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే కొండబాబు



కాకినాడ , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో నగరంలో భారీ వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో ఏర్పాటు చేసిన పలు పునరావాస కేంద్రాలను కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సందర్శించారు. తుఫాన్ ప్రభావిత ప్రజలకు అందుతున్న సహాయక చర్యలను స్వయంగా పరిశీలించి, కేంద్రాల్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్‌డీ ఆర్ఎఫ్ బృందాలతో మాట్లాడిన ఎమ్మెల్యే, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల రక్షణకు ప్రాధాన్యమిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ సహాయం అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్, అర్బన్ తహసీల్దార్ వి. జితేంద్ర,హెల్త్‌ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్ పాల్గొన్నారు.

రోటరీ వృద్ధాశ్రమంలో వినికిడి యంత్రాలు పంపిణీ



కాకినాడ , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): రోటరీ వృద్ధాశ్రమంలో నివాసముంటున్న వినికిడి సమస్య ఉన్నవృద్ధులకు శ్రవణ యంత్రాలను పంపిణీ చేశారు సుమారు 91,000 విలువచేసే వినికిడి యంత్రాలను ఏడుగురికి దాతలు సహకారంతో అందజేయడం జరిగిందని వృద్ధాశ్రమ కమిటీ కార్యదర్శి సత్తి రవి రెడ్డి తెలిపారు. ప్రతినెల రోటరీ వృద్ధాశ్రమంలో ఇన్ మేట్స్ కు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని ఇందులో భాగంగా ఈనెల వీరందరికీ ప్రముఖ ఈఎన్టీవైద్యులు పరీక్షలు నిర్వహించగా అందులో ఏడుగురికి వినికిడి సమస్య ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వారందరికీ ఉషారాణి చిక్కాల తాతాజీ సికె శ్రీనివాస్ పాబోలు పున్నయ్య వృద్ధాశ్రమ కమిటీ చైర్మన్ చోడి శెట్టి పద్దరాజు తాను కలిసి వారందరికీ శ్రవనేంద్రియాలను సమకూర్చామని సత్తి రవి రెడ్డి తెలిపారు. వృద్ధాశ్రమంలో నివాసముంటున్న మహిళలకు ఎప్పటికప్పుడు ఆరోగ్య సమస్యలతో పాటు ఇతర విషయాలలోనూ కమిటీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వీరందరికీ బలవర్ధకమైన ఆహారాన్ని దాతలు సహకారంతో నమకూరుస్తున్నామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో అధ్యక్షులు చోడిశెట్టి పద్మ రాజు, కార్యదర్శి సత్తి రవి రెడ్డి, కర్రి అచ్యుత రామ రెడ్డి కోశాధికారి సంజయ్ గుప్తా, పాబోలు పున్నయ్య, ఉషారాణి, తో పాటు వైద్యులు పాల్గొన్నారు.

అర్నాబ్ తుఫాను నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కాకినాడ ఎస్పీ జి.బిందు మాధవ్



కాకినాడ , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): అర్నాబ్ తుఫాను నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,తుఫాను ప్రభావం తగ్గే వరకు అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్,ఐపీఎస్ సూచించారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఈ క్రింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.తుఫాను నేపథ్యంలో ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు. అత్యవసర పరిస్థి తులు ఉంటే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లి ఆశ్రయం పొందాలి.అధికారుల సూచనలు పాటించాలి.పిల్లలు, వృద్ధులు ,గర్భిణులు, దివ్యాంగుల భద్రతపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పాఠశాలలు,కళాశాలలకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో పిల్లలు ఆటల కోసం బయటకు వెళ్లకుండా తల్లిదం డ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. చెరువులు,కాలువలు,నదులు, సముద్ర తీర ప్రాంతాలకు ఈత కొట్టడానికి లేదా సరదాగా గడపడానికి వెళ్ల కూడదు. భారీ వర్షాలు,ఈదురుగాలుల సమయంలో చెట్లు,విద్యుత్ స్తంభాలు,హోర్డింగ్‌లు,పాత భవనాల సమీపంలో ఉండకూడదు .తెగిపడిన విద్యుత్ తీగలను తాకకూడదు.వాటికి దూరంగా ఉండి వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి.వరద నీరు ప్రవహిస్తున్న రోడ్లు, వాగులు,కల్వర్టులను దాటడానికి ప్రయత్నించకూడదు.అత్యవసరమైతే తప్ప ద్విచక్ర వాహనాలు, కార్లపై ప్రయాణాలు చేయకూ డదు.ఇళ్లలో విద్యుత్ పరికరాలు,గ్యాస్ కనెక్షన్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరమైనప్పుడు విద్యుత్ సరఫరాను నిలిపివే యాలి .తాగునీరు,ఆహార పదార్థాలు,మందులు, టార్చ్‌లైట్లు,మొబైల్ ఛార్జర్లు, బ్యాటరీలు వంటి అత్యవసర వస్తువులను సిద్ధంగా ఉంచుకోవాలి.వర్షం,గాలుల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు కిటికీలు, తలుపులు మూసి సురక్షితమైన గదిలో ఉండాలి. బలహీనంగా ఉన్న గోడలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లు,రేకుల షెడ్లలో నివసించే వారు సురక్షిత మైన ప్రదేశాలకు వెళ్లాలి.సము ద్రంలో చేపల వేటకు వెళ్లకూ డదు.ఇప్పటికే సముద్రంలో ఉన్న మత్స్యకారులు సంబంధిత అధికారుల సూచనలను పాటించాలి.వదంతులను నమ్మకూడదు,ఇతరులకు పంపకూడదు. వాతావరణం, తుఫాను హెచ్చరికలకు సంబంధించి అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలి.అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా రోడ్లపై అనవసరంగా గుమిగూడ కూడదు .ప్రమాదకర ప్రాంతాల్లో ఫొటోలు, వీడియోలు తీసేందుకు వెళ్లకూడదు.పశువులు,ఇతర పెంపుడు జంతువులను సురక్షిత ప్రాంతాలకు తరలించి వాటికి అవసరమైన ఆహారం,నీరు అందుబాటులో ఉంచాలి. పోలీసు,రెవెన్యూ, అగ్నిమాపక, విద్యుత్ మరియు ఇతర అత్యవసర సేవల సిబ్బంది సూచనలకు సహకరించాలి. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సంబంధిత అధికారులకు సమా చారం అందించాలి. ఏదైనా ప్రమాదం ,అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే పోలీసు అత్యవసర సహాయ నంబర్ 112కు లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్స్ 94949 33233, 94906 19298 లకు కాల్ చేయాలి.తుఫాను సమయంలో ప్రజల ప్రాణ భద్రతే ప్రధానమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి అధికారుల సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ కోరారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ తమ కుటుంబ సభ్యులు,ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ఆకాశవాణిలో కరక రాజుబాబు లలిత సంగీత గానామృతం..!



కాకినాడ , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రంలో గాయకుడు కరక రాజుబాబు ఆలపించిన లలిత సంగీత గీతాలను రికార్డు చేశారు. ప్రముఖ రచయితలు బి.రజ నీకాంత రావు, కలగ కృష్ణమోహన్, శేషుబాబులు రచించిన “అందాల జాబిలి...”, “చూపులలో వెన్నెల లై...”, “నీలిమేఘాంగన...” తదితర లలిత సంగీత గీతాలను గాయకుడు కరక రాజుబాబు మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కీబోర్డు ప్లేయర్ రాంజీ, ప్రముఖ తబలా విద్వాంసులు రామారావులు వాయిద్య సహకారాన్ని అందించారు. ఈ రికార్డింగ్ కార్యక్రమం ఆకాశవాణి ప్రోగ్రామ్ అధికారిణి కె. ఇందిరా నేతృత్వంలో, కుమారి శ్రీదేవి, బి. రాజు ల ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా మనోహరంగా గానం చేసిన గాయకుడు కరక రాజుబాబును ఆకాశవాణి అధికార బృందం ప్రత్యేకంగా అభినందించింది. అనంతరం గాయకుడు రాజుబాబు ఆకాశవాణి అధికారులకు, కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

రామ చంద్రపురం పురపాలక సంఘం చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యం

కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రాపురం , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామ చంద్రపురం పురపాలక సంఘం చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా కార్మికశాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ వ్యూహాలకు పదును పెడుతున్నారు. చైర్ పర్సన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావు కు వస్తున్న స్పందనను విజయతీరాలకు చేర్చేందుకు సుభాష్ కూటమి నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న తీరు రాజకీయ ప్రాధాన్యతను సంతరిం చుకుంది. అభ్యర్థి ఎంపిక నుంచి క్షేత్రస్థాయి ప్రచార వ్యవహారాల వరకు ప్రతి అంశాన్ని సమన్వయంతో ముందుకు తీసుకువెళ్ళుతున్న మంత్రి సుభాష్ తీరుతో కూటమి నాయకులు, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపు తున్నది. ఈ పరిణామాల నేపథ్యంలో రామచంద్రపురం పురపాలక ఎన్నికల్లో కూటమి అభ్యర్థి శేషారావు గెలుపు దిశగా ముందడుగు వేస్తున్నారన్న అంచనాలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. రాజకీయాల్లో నాయకత్వం అంటే కేవలం ఆదేశాలు ఇవ్వడం కాదు. అందరినీ కలుపుకొని లక్ష్యం దిశగా నడిపించడంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ ఇప్పటికే విజయం సాధించారు కాలుకు బలపం కట్టుకున్నట్టుగా మంత్రి సుభాష్ కూటమి అభ్యర్థి గెలుపు కోసం అహరం శ్రమిస్తున్నారు. తాను శాసనసభ్యుడిగా పోటీ చేసిన సమయంలో కంటే మరింత రెట్టింపు ఉత్సాహంతో శేషారావు గెలుపు బాధ్యతను తన భుజస్కందాలపై వేసుకుని ఇంటింటి ప్రచారంలో బిజీగా ఉన్నారు, అంతేకాక కూటమి నాయకుల మధ్య ఎలాంటి విబేధాలకు ఆస్కారం లేకుండా అన్ని సామాజిక వర్గాల వారిని స్వయంగా కలుస్తూ కూటమి విజయావ కాశలను మంత్రి సుభాష్ మార్గం సుగమం చేశారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఏ ఎన్నికలోనైనా అభ్యర్థి బలంతో పాటు కూటమి పార్టీల మధ్య ఐక్యత, స్థానిక నాయకుల సహకారం, కార్యకర్తల శ్రమ కీలక పాత్ర పోషిస్తాయి, ముఖ్యంగా పురపాలక ఎన్నికల్లో వార్డుల వారీగా ప్రజలతో ఉన్న సంబంధాలు, స్థానిక సమస్యలపై అవగాహన వివిధ వర్గాల మద్దతు ఫలితాలను ప్రభావితం చేస్తాయి. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని మంత్రి వాసంశెట్టి సుభాష్ సమిష్టి కృషికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఒకవైపు మంత్రి సుభాష్ , ఆయన తండ్రి వాసంశెట్టి సత్యంల రాజకీయ అనుభవంతో శేషారావు గెలుపు నల్లేరు పై నడకేనని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. మంత్రిగా రామచంద్రపురం పట్టణాన్ని అభివృద్ధి చేయడం కూడ కూటమి అభ్యర్థికి కలిసి వచ్చే అంశంగా కనిపిస్తున్నది. వాసంశెట్టి కుటుంబానికి ప్రజలతో అనుబంధం, అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారంలో చొరవ వల్ల కూటమి అభ్యర్థి విజయానికి పునాదులు అవుతాయని రాజకీయ పండితులు అంటున్నారు.

సీతంపేటలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ స్థాయి

ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహణ

సమావేశంలో పాల్గొన్న మేయర్ అభ్యర్థిని వరుదు కళ్యాణి, జిల్లా అధ్యక్షులు కే.కే. రాజు



విశాఖపట్నం , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): మహా విశాఖ నగర పాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థిని, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి విజయాన్ని కాంక్షిస్తూ విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని సీతంపేటలో ఎన్నికల శంఖారావం పూరించారు. ఇందులో భాగంగా సీతంపేటలోని ఎస్.కె.వై. ఎస్.ఎస్. ఫంక్షన్ హాల్‌లో 50, 51వ వార్డులకు సంబంధించి వైఎస్సార్‌సీపీ ఆత్మీయ సమావేశం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కే.కే. రాజు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో 50వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి మువ్వల సంతోష్ , 51వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిని సాన బోయిన లలిత కుమారితో పాటు ఆయా వార్డులకు చెందిన వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. 50, 51వ వార్డులకు చెందిన బూత్ కమిటీ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, క్రియాశీల కార్యకర్తలు, మహిళలు, వార్డు ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నగర సమగ్ర అభివృద్ధికి, ముఖ్యంగా మురికివాడల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు, పర్యావరణ పరిరక్షణకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ వార్డుల అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీ అభ్యర్థులు కృషి చేస్తారని పేర్కొన్నారు. రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మేయర్ అభ్యర్థిని వరుదు కళ్యాణితో పాటు 50వ వార్డు అభ్యర్థి మువ్వల సంతోష్‌ని, 51వ వార్డు అభ్యర్థిని సాన బోయిన లలిత కుమారిని ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా బూత్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల్లోకి వెళ్లాలని, పార్టీ విధానాలను, అభివృద్ధి లక్ష్యాలను ప్రజలకు వివరించాలని నాయకులు పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఐక్యత, కార్యకర్తల సమష్టి కృషితో రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించాలనే లక్ష్యంతో ఈ సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

తుఫాను నేపథ్యంలో ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత



విశాఖపట్నం , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఏపీఎస్ఆర్టీసీ విశాఖపట్నం రీజనల్ మేనేజర్ బి. అప్పలనాయుడు ద్వారకా బస్ స్టేషన్‌ను తనిఖీ చేసి, బస్సు సర్వీసుల నిర్వహణపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రయాణికుల క్షేమం కోసం ఈరోజు సుమారు 160 బస్సు సర్వీసులను రద్దు చేసినట్లు రీజనల్ మేనేజర్ తెలిపారు. చింతపల్లి, భద్రాచలం సర్వీసులను పూర్తిగా రద్దు చేయడంతో పాటు విశాఖపట్నం నుంచి విజయవాడ, హైదరాబాద్, అమలాపురం, భీమవరం, కాకినాడ, ఇచ్ఛాపురం తదితర ప్రాంతాలకు వెళ్లే సర్వీసులను కూడా తాత్కాలికంగా రద్దు చేసినట్లు వెల్లడించారు. తుఫాను ప్రభావం కారణంగా అక్టోబర్ 28వ తేదీన కూడా ఈ సర్వీసులు రద్దు చేయబడతాయని, పరిస్థితులు అనుకూలిస్తే అక్టోబర్ 29వ తేదీ నుంచి బస్సు సర్వీసులను యథావిధిగా పునరుద్ధరిస్తామని ఆయన తెలిపారు. బస్ స్టేషన్‌లో ఉన్న ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు బస్సులను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అదేవిధంగా, తుఫాను నేపథ్యంలో ఏపీఎస్ఆర్టీసీ డిపోలు, బస్సులు మరియు ఇతర ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. వర్షాల సమయంలో విధులు నిర్వహించే డ్రైవర్లు, కండక్టర్లు ప్రత్యేక అప్రమత్తత పాటించాలని, నీరు నిలిచిన రహదారులపై ప్రయాణించే ముందు నీటి లోతును అంచనా వేసి, సురక్షితమని నిర్ధారించుకున్న తర్వాతే ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రయాణికుల భద్రతే ప్రధాన లక్ష్యమని, తుఫాను పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని రీజనల్ మేనేజర్ విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కె.పద్మావతి, సంబంధిత సూపర్‌వైజర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం..ప్రలోభాలకు అమ్ముడుపోవద్దు!

కవిటి , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన ఆయుధమని, 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు తన ఓటు హక్కు ప్రాధాన్యాన్ని తెలుసుకోవాలని సోషల్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్ చెన్నూరు మల్లేశ్వరరావు సూచించారు. ఓటును నోటుకో, మద్యం ప్రలోభానికో అమ్ముకోవద్దని, ఆలోచించి ఓటు వేయడం ద్వారా సమాజ భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యక్తిగత నేపథ్యంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తులు మరియు, ప్రజా సమస్యలపై అవగాహన, సమాజ అభివృద్ధికి కృషి చేసే నిబద్ధతను పరిశీలించాలని సూచించారు.

సబ్బవరం ఎంపీటీసీ బరిలో 43 మంది అభ్యర్థులు

సబ్బవరం , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): సబ్బవరం మండలంలో 19 ఎంపీటీసీ సిగ్మెట్ గాను 43 మంది అభ్యర్థులు, సబ్బవరం మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి కే రమామని విలేకరులకు తెలిపిన వివరాలు ప్రకారం, మండలంలో 19 ఎంపీటీసీ సిగ్నెట్లకు గాను ఈనెల 21వ తేదీ 23వ తేదీ వరకు మూడు రోజుల్లో 147 మంది అభ్యర్థులు నామినేషన్ వెయ్యగ ,ఈనెల 24వ తేదీన సూట్నీ లో 147 మంది అర్హులు అయ్యారని, కాగా మంగళవారం 147 మందిలో 104 మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, మిగిలిన 43 మంది అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు, ఇందులో తెలుగుదేశం పార్టీ నుండి 13 మంది, జనసేన పార్టీ నుండి 9 మంది, వైయస్ఆర్ పార్టీ నుండి 19 మంది, ఇండిపెండెంట్ నుండి ఒకరు, బిజెపి నుండి 1 ఒకరు, మొత్తం 43 మంది ఈ ఎంపీటీసీ ఎన్నికల్లో బరిలో ఉన్నారని ఈ సందర్భంగా ఆమె విలేకరులకు తెలిపారు.

అర్నబ్ తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గాజువాక సీఐ వాసు నాయుడు



గాజువాక , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): అర్నబ్ తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తుఫాను కారణంగా సంభవించే ప్రమాదాల నుంచి రక్షణ పొందేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని గాజువాక పోలీస్ స్టేషన్ సీఐ వాసు నాయుడు ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా సీఐ ప్రజలకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు: 1. అనవసర ప్రయాణాలు వద్దు: తుఫాను సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు. భారీ వర్షాలు, ఈదురుగాలుల సమయంలో సురక్షితమైన ప్రదేశాల్లో ఉండాలి. 2. విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్త: తెగిపడిన విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల కు దూరంగా ఉండాలి. వాటిని తాకడానికి ప్రయత్నించకూడదు. 3. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: వరద నీరు చేరే అవకాశం ఉన్న ప్రాంతాల ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి. అధికారులు సూచిస్తే వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి. 4. చెట్లు, హోర్డింగులకు దూరంగా ఉండాలి: బలమైన గాలులు వీచే సమయంలో చెట్ల కింద, పాత గోడల పక్కన, హోర్డింగుల కింద నిలబడకూడదు. వాహనాలను కూడా అలాంటి ప్రదేశాల్లో పార్కింగ్ చేయకూడదు. 5. వాహనదారులు జాగ్రత్తగా ఉండాలి: నీటితో నిండిన రహదారులు, కల్వర్టులు దాటకూడదు. వాహనాలను నెమ్మదిగా నడుపుతూ ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటించాలి. 6. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకూడదు: అధికారుల హెచ్చరికలు అమల్లో ఉన్నప్పుడు చేపల వేటకు వెళ్లకూడదు. సముద్ర తీర ప్రాంతాల్లో అలల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు బీచ్‌లకు వెళ్లకూడదు. 7. అత్యవసర వస్తువులు సిద్ధంగా ఉంచుకోవాలి: తాగునీరు, పొడి ఆహారం, టార్చ్‌లైట్, మందులు, మొబైల్ ఛార్జింగ్ కోసం పవర్ బ్యాంక్, ముఖ్యమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలి. 8. పిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ: పిల్లలను బయటకు ఒంటరిగా పంపకూడదు. వృద్ధులు, గర్భిణులు, అనారోగ్యంతో ఉన్నవారిని సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలి. 9. పుకార్లను నమ్మవద్దు: తుఫానుకు సంబంధించిన తప్పుడు వార్తలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయకూడదు. వాతావరణ శాఖ, జిల్లా యంత్రాంగం విడుదల చేసే అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలి.

కూటమి అభ్యర్థులకు బీఫారాలు అందజేసిన పార్టీ సీనియర్ నేత వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్



కాజులూరు , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా.. ప్రజల మద్దతుతో ముందుకు సాగాలని కూటమి పార్టీ అభ్యర్థులకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ పిలుపునిచ్చారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని కాజులూరు, కె. గంగవరం మండలాల్లో ఎన్నికల బరిలో నిలిచిన కూటమి ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకు వారి చేతుల మీదుగా బీఫారాలు అందజేశారు.ఈ సందర్భంగా అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు.. ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ, కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రజలను నేరుగా కలుసుకుని, వారి సమస్యలను తెలుసుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.. రామచంద్రపురం నియోజకవర్గంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అభ్యర్థులకు సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండున్నరేళ్ల కాలంలో అన్ని వర్గాలకు, అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేస్తూ అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే ప్రజా ప్రభుత్వంగా గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పనితీరును, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించి, ప్రతి ఓటరును ఆత్మీయంగా కలుసుకుంటూ విజయం సాధించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ప్రజలు బలపరచాలని విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో జరిగిన నష్టాలను, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను బేరీజు వేసుకుని ప్రజలు తమ అమూల్యమైన ఓటును కూటమి అభ్యర్థులకు వేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై, ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలను వివరించి, ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల టిడిపి అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, కాజులూరు మండల అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, కూటమి పార్టీ నాయకులు మసేను (రేవు శీను), మరివాడ సూరిబాబు,రవ్వా భూషణం, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాలలో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

రాజమహేంద్రవరం , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): ప్రభుత్వ వైద్య కళాశాల, రాజమహేంద్రవరంలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి డిప్లొమా కోర్సుల్లో మిగిలిన ఖాళీల భర్తీకి రెండో దశ ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్ ఎస్ రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ డిప్లొమా కోర్సుల్లో మొత్తం 43 ఖాళీలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజీ (డిఎంఎల్టీ)లో 16, డిప్లొమా ఇన్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ (డిఓఎలో 9, డిప్లొమా ఇన్ ఈసీజీ టెక్నీషియన్ (డిఈసిజి)లో 9, డిప్లొమా ఇన్ అనస్థీషియా అండ్ ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ (డిఓఎటిటి)లో 9 ఖాళీలు ఉన్నాయని వివరించారు.అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ప్రభుత్వ వైద్య కళాశాల, రాజమహేంద్రవరం కార్యాలయంలో సమర్పించాలి.

ములంపాక అప్పారావు రాకతో 78వ వార్డులో జోష్

మల్కాపురం, అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): జీవీఎంసీ 78వ వార్డులో తెలుగుదేశం పార్టీలో కొత్త ఉత్సాహం నెలకొంది. టీడీపీ సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త ఎం.అప్పారావు రాకతో 78వ వార్డులో జోష్ రెట్టింపు అయ్యింది.78వ వార్డు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అనురాధ అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అనురాధ గెలుపు కోసం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కూటమి నాయకులు అందరూ కలిసికట్టుగా ప్రచారంలో అహర్నిశలు కృషి చేస్తున్నారు.వార్డులో గడపగడప ప్రచారంలో పాల్గొంటూ “సైకిల్ గుర్తుకే మన ఓటు” అని ప్రజలను కోరుతున్నారు.అనురాధ గెలిస్తేనే 78వ వార్డు అభివృద్ధి సాధ్యం పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు చంద్రబాబు నాయుడు అభివృద్ధి పాలనను చూసి మీ అమూల్యమైన ఓటు గుర్తులు వేయండి ఎం. అప్పారావు ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రచారంలో మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని అనురాధకు మద్దతు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు మజ్జి సోమేష్ పార్లమెంట్ సభ్యులు సీనియర్ నాయకులు కాకి పోలిరెడ్డి గాజువాక డిపో ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ సత్యల శ్రీనివాసరావు, నీలాపు జోగిబాబు చింతలపూడి శివ పైడిరాజు శంకరమ్మ కరుణాకర్ దేవిడ్ అధిక శాతంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

శ్రీ పైడితల్లమ్మ సిరిమానోత్సవం బందోబస్తు పర్యవేక్షణ



విజయనగరం , అక్టోబర్ 27 (మనం న్యూస్): ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి సిరిమానోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసింది. విశాఖపట్నం రేంజ్ ఐజీపీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్, జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్, ఐపీఎస్ పర్యవేక్షణలో చేపట్టిన పటిష్టమైన బందోబస్తు, ముందస్తు భద్రతా చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. సిరిమానోత్సవం భద్రత కోసం సుమారు 3,000 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టారు. ఐజీపీ, జిల్లా ఎస్పీ స్వయంగా సిరిమాను వెంట మూడుసార్లు తిరుగుతూ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు, సిబ్బందికి ఎప్పటికప్పుడు అవసరమైన సూచనలు చేశారు. ముందస్తు ప్రణాళికతో హుకుంపేట నుంచి సిరిమానును ప్రధాన ఆలయానికి తీసుకురావడం, నిర్ణీత సమయానికి సిరిమాను తిరిగేలా చర్యలు చేపట్టడం వల్ల ఉత్సవం చీకటి పడకముందే సజావుగా ముగిసింది. ఆర్నబ్ తుఫాను ప్రభావంతో వర్షం కురుస్తున్నప్పటికీ, పోలీసు అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ భక్తులకు భద్రత కల్పించారు. భక్తులు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల దారి మళ్లింపు చర్యలను సమర్థవంతంగా చేపట్టారు. పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సుమారు 200 సీసీ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయి అధికారులకు తక్షణ భద్రతా సూచనలు అందించారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులు తదితరులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక పోలీసు సేవాదళ్ ద్వారా సహాయం అందించారు. రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక క్రైమ్ బృందాలతో నిఘా ఏర్పాటు చేసి జేబు దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌ల నివారణకు చర్యలు చేపట్టారు. సిరిమానోత్సవం అనంతరం కూడా పోలీసు సిబ్బంది విధుల్లో కొనసాగుతూ, భక్తుల రాకపోకలు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంతో పాటు ప్రజలు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకునేలా చర్యలు చేపట్టారు. సిరిమానోత్సవం ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజలు, భక్తులు, ఇతర జిల్లాల నుంచి విధులకు వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి విశాఖపట్నం రేంజ్ ఐజీపీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్, జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్, ఐపీఎస్ కృతజ్ఞతలు తెలిపారు.

మావోయిస్టు పార్టీపై విరక్తి..ముగ్గురు ఏరియా కమిటీ సభ్యుల లొంగుబాటు

పార్టీలో వివక్ష.. అడవుల్లో ప్రాణభయం..అగ్రనేతల వ్యక్తిగత పనులతో విసుగు..మిగిలిన మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి రావాలి : ఎస్పీ కె. చక్రవర్తి



పోలవరం జిల్లా (చింతూరు , అక్టోబర్ 28 (గ్లోబల్ వార్త): మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలపై నమ్మకం సడలడం, పార్టీలో వివక్ష ఎదురుకావడం, అడవుల్లో పోలీసుల గస్తీ పెరగడంతో ప్రాణభయం వెంటాడటం వంటి కారణాలతో ముగ్గురు మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యులు మంగళవారం పోలవరం జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా చింతల్‌నార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెంటపాడు ప్రాంతానికి చెందిన మాడివి కోయిందే అలియాస్ రజినీ (22), హేమ్ల హిడుమా అలియాస్ దీపక్ (44), కొవ్వాసి జోగి అలియాస్ గంగి (34) లొంగిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా చింతూరు పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ కె. చక్రవర్తి మాట్లాడుతూ.. మావోయిస్టు పార్టీలో గిరిజన నాయకులు వివక్షకు గురవు తున్నారని, అగ్రనేతలు తమతో వ్యక్తిగత పను లు చేయించుకోవడం పట్ల విసుగు చెందారని తెలిపారు. ప్రజల్లో పార్టీకి ఆదరణ తగ్గిపోవ డం, పార్టీ సిద్ధాంతాలపై నమ్మకం కోల్పోవడం కూడా లొంగుబాటుకు కారణాలుగా పేర్కొన్నారు. అడవుల్లో పోలీసుల గస్తీ పెరగడం, కొత్త పోలీసు క్యాంపులు ఏర్పాటు కావడంతో స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితి ఏర్పడిందని, ఎప్పుడు ఏం జరుగుతుందోననే భయం మధ్య జీవించాల్సి వస్తోందని లొంగిపోయిన వారు తెలిపినట్లు ఎస్పీ వెల్లడించారు. గుత్తికోయ యువత అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మావోయిస్టు పార్టీలో చేర్చుకుం టున్నారని, తమ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గమనించి సాధారణ జీవితంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు వివరించారు. మావోయిస్టు పార్టీని వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చిన వారికి ప్రభుత్వ పునరావాస విధానం ప్రకారం అర్హత మేరకు సంక్షేమ పథకాలు, ఇతర సౌకర్యాలు అందిస్తామని ఎస్పీ తెలిపారు. వారు కుటుంబాలతో కలిసి ప్రశాంతంగా జీవిస్తూ, పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుకుని అభివృద్ధి బాటలో నడిచేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పారు. లొంగిపోయిన వారికి అందాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

ఆయుధాలు వీడి సాధారణ జీవితంలోకి రావాలి : ఎస్పీ కే చక్రవర్తి

ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో అడవుల్లో ఉంటూ ప్రాణాలను పణంగా పెట్టడం వల్ల సాధించేదేమీ లేదని ఎస్పీ కె. చక్రవర్తి మిగిలిన మావోయిస్టులకు పిలుపునిచ్చారు. ప్రజలంతా కుటుంబాలతో కలిసి ప్రశాంతంగా జీవిస్తున్నారని, మావోయిస్టులు కూడా ఆయుధాలు వీడి సమాజంలో కలిసిపోవాలని సూచించారు. ఇంకా పార్టీలో కొనసాగుతున్న వారు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని స్వచ్ఛందంగా బయటకు రావాలని, సమీప పోలీస్‌స్టేషన్ లేదా జిల్లా పోలీసు ఉన్నతాధికారులను సంప్రదించాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస సదుపాయాలను సద్వినియోగం చేసుకుని కుటుంబాలతో కలిసి కొత్త జీవితాన్ని ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఇన్‌చార్జి ఓఎస్‌డీ జావలి ఆల్ఫోన్స్ ఐపీఎస్, చింతూరు ఎస్‌డీపీఓ కె. ఉదయ పావని, సీఐ సీహెచ్. గోపాలకృష్ణ, ఎస్ఐ ఎం. సంతోష్ కుమార్, సీఆర్‌పీఎఫ్ 42వ బెటాలియన్ అధికారులు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నష్టం అంచనాకు కేంద్ర బృందాలను పంపండి

ఒకటి తరువాయి కృష్ణా జిల్లాల్లో తుఫాన్ ప్రభావం అధికంగా ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. ఆయా ప్రాంతాల్లో పంట నష్టాన్ని అంచనా వేసి, బాధిత రైతులకు అవసరమైన సహాయం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

180 ఇళ్లు దెబ్బతినగా.. రహదారులపై 220 చెట్లు కూలాయి...

ప్రాథమిక అంచనా ప్రకారం రాష్ట్రంలో 180 ఇళ్లు దెబ్బతిన్నాయని చంద్రబాబు వెల్లడించారు. రహదారులపై 220కి పైగా చెట్లు కూలిపోయాయని తెలిపారు. తీర ప్రాంతాల్లో పలు చోట్ల రహదారులు ధ్వంసమయ్యాయని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని లేఖలో వివరించారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్, తాగునీటి సరఫరాను పునరుద్ధరించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.

కేంద్ర సహకారం కొనసాగించాలని విజ్ఞప్తి...

తుఫాన్ నష్టంపై సమగ్ర అంచనా పూర్తయిన తర్వాత కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని చంద్రబాబు వెల్లడించారు. నష్టం అంచనాకు వీలైనంత త్వరగా కేంద్ర బృందాలను రాష్ట్రానికి పంపించాలని అమిత్ షాను కోరారు. సహాయక చర్యలకు ఎన్‌డీఆర్ఎఫ్‌తోపాటు ఇతర కేంద్ర సంస్థల సహకారం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు నిరంతరం సహకారం అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను పునరుద్ధరించేందుకు సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు లేఖలో వివరించారు.

ఆర్నబ్ తుఫాన్ నష్టంపై అమిత్ షాకు ఫోన్‌లో వివరించిన చంద్రబాబు

రాష్ట్రంపై ఆర్నబ్ తుఫాన్ భీభత్సంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో మాట్లాడి వివరించారు. ప్రభావిత జిల్లాలైన విశాఖ, కోనసీమ, కాకినాడ, తూర్పు, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా జిల్లాల్లోని పరిస్థితి గురించి కేంద్ర హోంమంత్రికి తెలియజేశారు. తుఫాన్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమికంగా 70 వేల పైచిలుకు హెక్టార్లలో పంట నీటమునిగినట్టు తెలిపారు. 10,500 హెక్టార్లలో ఉద్యాన పంటలతో పాటు ఇళ్లు, రహదారులు, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని వివరించారు. తుఫాన్ ప్రభావంతో ఆస్తి, ప్రాణ నష్టం కలగకుండా తీసుకున్న ముందస్తు చర్యల గురించి అమిత్ షాకు సీఎం వివరించారు. ముంపు ప్రాంతాల ప్రజలను షెల్టర్లకు తరలించినట్టు ఫోన్‌లో తెలియజేశారు. ప్రాథమికంగా నష్టం అంచనాలను కేంద్రానికి పంపుతున్నామని.. కేంద్ర బృందాలను కూడా రాష్ట్రానికి పంపాలని కోరారు. కేంద్రం నుంచి సాయం అందేలా చూడాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో వినతి చేశారు.

ఆర్నబ్ తుఫాన్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష.. సీసీ కెమెరాలతో పరిస్థితుల పరిశీలన

రాష్ట్రంలో ఆర్నబ్ తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ.. అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. తుఫాన్ నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై కీలక ఆదేశాలు ఇస్తున్నారు. తాజాగా సెక్రటేరియెట్‌లోని ఆర్టీజీఎస్ నుంచి సీసీ కెమెరాల ద్వారా తుఫాన్ ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితిని పరిశీలించారు. ఆర్నబ్ తుఫాన్ గమనాన్ని.. ప్రస్తుతం క్షేత్రస్థాయిలోని పరిస్థితిని సీఎంకు ఆర్టీజీఎస్ అధికారులు వివరించారు. వివిధ ప్రాంతాల్లో చెట్లు కూలిపోవడంతో ఎక్కడైనా ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.జాతీయ రహదారులతో పాటు ఇతర చోట్ల ఏమైనా చెట్లు విరిగిపడితే వెంటనే తొలగించి రవాణా వ్యవస్థను పునరుద్ధరించాలని సీఎం సూచించారు. తుఫాన్ హెచ్చరికలు వచ్చినప్పట్నుంచి ఆర్టీజీఎస్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ వివరించారు. మనమిత్ర యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు చేరవేయడంతో పాటు సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నట్టు సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు.

వైసీపీ ఓటు బ్యాంక్ ఇంకా తగ్గాలి.. రాష్ట్రం బాగుపడాలంటే అదే మార్గం: సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో వైసీపీ ఓటు బ్యాంకు ఇప్పటికే గణనీయంగా తగ్గిపోయిందని, రాష్ట్రం బాగుపడాలంటే ఆ ఓటు బ్యాంకు మరింత తగ్గాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధన కోసమే ఎన్డీఏ కూటమి శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన 45 వేల మంది ముఖ్య నేతలు, కార్యకర్తలతో బుధవారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ ఓటు బ్యాంకు పతనం రాష్ట్ర ప్రగతికి సూచికగా మారాలని ఆకాంక్షించారు. గొడ్డలి పార్టీ చతికిల పడిందని, ఆ పార్టీ అధినేత ఒక తీవ్రవాదిలా "హిట్ అండ్ రన్" తరహా రాజకీయాలు చేస్తున్నారని, బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చుని రాష్ట్రంపై కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఆయన ధ్యాసంతా ప్రజల సంక్షేమంపై కాకుండా, ఆస్తులు కూడబెట్టుకోవడంపైనే ఉందని విమర్శించారు. గొడ్డలి పార్టీ గతంలో చేసిన అరాచకాలు, అకృత్యాలపై ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత కూటమి కార్యకర్తలపై ఉందని దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికలను అడ్డుకోవడానికి ఏకంగా 62 పిటిషన్లు వేసి సుప్రీంకోర్టు వరకు వెళ్లినా, న్యాయస్థానం కూడా వారి కుట్రలను తిరస్కరించిందని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు "సుపరిపాలన" అనే నినాదాన్ని విశ్వసించి ఎన్డీఏ కూటమికి చరిత్రాత్మక విజయాన్ని అందించారని చంద్రబాబు అన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కేవలం 28 నెలల కాలంలోనే తమ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ నిర్వహించడం, పేదలకు ఇళ్ల పట్టాలు, రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించడం, గుంతలు లేని రోడ్ల నిర్మాణం వంటి పనులు చురుగ్గా సాగుతున్నాయని వివరించారు. గత ప్రభుత్వం బటన్లు నొక్కడంపై పెట్టిన శ్రద్ధ అభివృద్ధిపై పెట్టలేదని ఎద్దేవా చేశారు. క్యాలెండర్ ప్రకారం సంక్షేమ ఫలాలను అందిస్తుండటంతో ప్రజల్లో ప్రభుత్వం పట్ల పూర్తి సంతృప్తి ఉందని ఆయన పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఐక్యత అత్యంత కీలకమని చంద్రబాబు ఉద్ఘాటించారు. మూడు పార్టీలు ఉన్నప్పుడు కొన్ని చిన్న చిన్న సమస్యలు సహజమని, అయితే రాష్ట్ర ప్రయోజనాల కోసం వాటిని అధిగమించాలని సూచించారు. పార్టీ అధినేతలు చర్చించి ఖరారు చేసిన అభ్యర్థుల విజయానికే అందరూ కట్టుబడి పనిచేయాలని ఆదేశించారు. ఎవరైనా రెబల్స్‌గా, స్వతంత్రులుగా పోటీలో నిలవడం కూటమి ధర్మానికి పూర్తిగా విరుద్ధమని, అలాంటి చర్యలను సహించేది లేదని హెచ్చరించారు. టికెట్లు ఆశించి భంగపడిన వారికి భవిష్యత్తులో నామినేటెడ్ పదవులు, ఇతర అవకాశాల ద్వారా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం అర్నబ్ తుపాను రూపంలో రాష్ట్రం ఒక విపత్తును ఎదుర్కొంటోందని, ఈ పరిస్థితిని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వివరించినట్లు తెలిపారు. ఒకవైపు తుపాను సహాయక చర్యలను సమీక్షిస్తూనే, మరోవైపు పార్టీ వ్యవహారాలకు, ఎన్నికల వ్యూహాలకు సమయం కేటాయిస్తున్నట్లు చెప్పారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ బలంగా ఉందని, ఇప్పుడు స్థానిక సంస్థలను కూడా గెలుచుకుని "ట్రిపుల్ ఇంజిన్ సర్కార్" ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు.. ఇలా అన్నీ కైవసం చేసుకుని, 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్ల శాతాన్ని సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. సమయం తక్కువగా ఉన్నందున అత్యంత చురుగ్గా పనిచేసి కూటమి అభ్యర్థుల గెలుపును ఖరారు చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

స్థానిక ఎన్నికల్లో కూటమి నేతలు ఒకే జట్టుగా పనిచేయాలి.. సీఎం చంద్రబాబు పిలుపు

టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన 45 వేల మంది నేతలు, కార్యకర్తలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సుపరిపాలన నినాదంతో మూడు పార్టీలు కలిసి 2024లో ఎన్నికలకు వెళ్లామని.. ప్రజలు విశ్వసించి ఎన్డీఏకు చరిత్రాత్మక విజయాన్ని అందించారని తెలిపారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగానే పాలన అందిస్తున్నామన్నారు. చెప్పినట్లుగానే సుపరిపాలన అందిస్తున్నామని అన్నారు. 3 పార్టీల కార్యకర్తలు సార్వత్రిక ఎన్నికల్లో ఒకే మాట–ఒకే బాట అన్నట్టుగా పని చేశారని చెప్పుకొచ్చారు. ఎన్నికల సమయంలో ఒక పార్టీలోనే అనేక ఇబ్బందులు ఉంటాయని సీఎం అన్నారు. ఇప్పుడు కూటమిలో మూడు పార్టీలు ఉన్నప్పుడు సమస్యలు కూడా ఉంటాయని.. అయితే రాష్ట్రం కోసం ఆ చిన్నచిన్న సమస్యలను అధిగమించాలని నేతలకు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఏ విధంగా కలిసి పని చేశారో... అదే విధంగా స్థానిక ఎన్నికల్లోనూ 3 పార్టీలు ఒకే జట్టు అన్నట్టు ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ అధినేతలంతా కూర్చొని సీట్లపై క్లారిటీ ఇచ్చామని... దానికి తగ్గట్టుగా కూటమి కార్యకర్తలు పని చేయాలని తెలిపారు. ఇప్పుడు సీట్లు రాని వారికి నామినేటెడ్ పదవులు, ఛైర్మన్ పదవుల ద్వారా అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఎన్డీఏ నిర్ణయించిన అభ్యర్థులకే మద్దతు తెలిపాలని... వారి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెబల్స్, స్వతంత్రులుగా పోటీలో ఉండటానికి వీల్లేదని... ఇది కూటమి ధర్మానికి విరుద్ధమన్నారు.

కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో సంతృప్తి..

స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకునేందుకు గొడ్డలి పార్టీ 62 పిటిషన్లు వేసి సుప్రీంకోర్టు వరకూ వెళ్లిందని ముఖ్యమంత్రి విమర్శించారు. సుప్రీంకోర్టు కూడా ఎన్నికలను వాయిదా వేయడానికి అంగీకరించలేదన్నారు. ఆర్నబ్ తుఫాన్ ప్రభావం రాష్ట్రంపై గట్టిగా ఉందని.. రాష్ట్రంలోని తుఫాన్ పరిస్థితిని కేంద్రమంత్రి అమిత్ షాకు వివరించినట్లు చెప్పారు. రెండ్రోజులుగా తుఫాన్‌పై సమీక్షిస్తూనే మరోవైపు పార్టీకి సమయం కేటాయిస్తున్నామన్నారు. మూడు పార్టీల నేతలు చర్చించుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల కేటాయింపులు జరిపామని అన్నారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వం పట్ల సంతృప్తి ఉందని.. కేలండర్ ప్రకారం సంక్షేమం ఇస్తున్నామన్నారు. డీఎస్సీ నిర్వహించామని.. పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామని చెప్పారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించామని, గుంతలు లేని రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం బటన్లు నొక్కుతున్నామంటూ అభివృద్ధి కార్యక్రమాలను పక్కన పెట్టిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు రావాలని అన్నారు.

అదే స్ఫూర్తితో పనిచేయండి...

ఓట్ షేర్ పెరగాలని.. స్ట్రైక్ రేట్‌లో దూసుకెళ్లాలని చంద్రబాబు వెల్లడించారు. మూడు పార్టీల కార్యకర్తలు గతంలో ఎవరు అభ్యర్థి అనేది చూడకుండా ఓటువేసి గెలిపించారని గుర్తుచేశారు. మనసు పెట్టి పని చేశారని... ఇప్పుడూ అదే స్ఫూర్తితో పని చేయాలని సూచించారు. గొడ్డలి పార్టీ చతికల పడిందని... బెంగళూరులో కూర్చొని కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. హిట్ అండ్ రన్ మాదిరి, తీవ్రవాది తరహాలో జగన్ ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. గొడ్డలి పార్టీ అధినేత ధ్యాసంతా ప్యాలెస్‌లు, ఆస్తులపైనే ఉందని వ్యాఖ్యానించారు. ఆస్తులు కూడబెట్టుకునే పనిలో గొడ్డలి పార్టీ అధ్యక్షుడు చాలా బిజీగా ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. ఆ పార్టీ అరాచకాలను, ఆకృత్యాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. వైసీపీ ఓటు బ్యాంక్ ఇప్పటికే తగ్గిపోయిందని... అది ఇంకా తగ్గుతుందన్నారు. రాష్ట్రం బాగు కోసం మరింత తగ్గాలని తెలిపారు. 'మనం ప్రజల కోసం నిబద్ధతగా పని చేస్తున్నాం. అవతలి వారు గాలికి ఎలా తిరుగుతున్నారో అందరూ చూస్తూనే ఉన్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీఏ బలంగా ఉండాలి. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు అన్నీ మనమే గెలవాలి. ఇప్పుడు డబుల్ ఇంజిన్ సర్కారులో ఉన్నాం... ట్రిబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి. తక్కువ సమయమే ఉంది..ఈ వారం పాటు చురుగ్గా పని చేయాలి' అంటూ టెలికాన్ఫరెన్స్‌లో నేతలకు చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు.

స్పెయిన్‌లో ఘోర రైళ్లు ప్రమాదం

ఒకటి తరువాయి అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలు, క్షతగాత్రుల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. స్పెయిన్‌లోని టోలెడో సమీపంలో, మోరా--ఒర్గాజ్ పట్టణాల మధ్య ఈ ప్రమాదం జరిగినట్లు రైల్వే ఆపరేటర్ అడిఫ్ (ూాఐఅట) వెల్లడించింది. మాడ్రిడ్ నుంచి దక్షిణ స్పెయిన్‌లోని సెవిల్లె వైపు వెళ్తున్న రైళ్లు ఈ ఘటనలో చిక్కుకున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థ రెన్ఫే (=వఅటవ) నిర్వహిస్తున్న రైలు, ప్రైవేటు సంస్థ ఇరియో (×తీఎశీ) నిర్వహిస్తున్న రైలు ప్రమాదానికి గురైనట్లు ప్రాంతీయ ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. ఈ రోజు ఉదయం 9 గంటల తర్వాత (భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:30 గంటల తర్వాత) ఈ ప్రమాదం జరిగింది. రెండు రైళ్లు ఢీకొన్న ఘటనలో ఇరియో రైలుకు చెందిన రెండు బోగీలు పట్టాలు తప్పినట్లు అధికారులు తెలిపారు. అయితే ప్రమాదం ఎలా జరిగింది? రైళ్లలో ఏదైనా సాంకేతిక లోపం తలెత్తిందా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రమాదం నేపథ్యంలో మాడ్రిడ్--అండలూసియా హైస్పీడ్ రైల్వే మార్గంలో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అడిఫ్ ప్రకటించింది. సహాయక చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు ప్రత్యామ్నాయ ప్రయాణ ఏర్పాట్లపై సమాచారం తెలుసుకోవాలని సూచించారు. స్పెయిన్ ఆరోగ్య మంత్రి మోనికా గార్సియా ప్రమాద స్థలానికి సంబంధించిన దృశ్యాలు తీవ్రతను తెలియజేస్తున్నాయని అన్నారు. దేశం ఒక పెద్ద విషాదాన్ని ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. ప్రమాదంలో ఎంతమంది ప్రాణాలు కోల్పోయారు? ఎంతమందికి అత్యవసర వైద్య సేవలు, ఐసీయూ చికిత్స అవసరం? అనే వివరాలను అధికారులు సేకరిస్తున్నారని తెలిపారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే అత్యవసర సేవల సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులకు ప్రాథమిక వైద్యం అందించి ఆసుపత్రులకు తరలించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. క్షతగాత్రులకు సహాయం అందించేందుకు సమీపంలోని ఉర్దా పట్టణంలో క్రీడా ప్రాంగణాన్ని సిద్ధం చేయాలని అత్యవసర సేవల అధికారులు స్థానిక యంత్రాంగాన్ని కోరారు. కాస్టిల్లా–లా మంచా ప్రాంతీయ ప్రభుత్వం అత్యవసర ప్రణాళికను అమల్లోకి తెచ్చింది. వైద్య సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, సివిల్ ప్రొటెక్షన్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. క్షతగాత్రుల పరిస్థితిని బట్టి తదుపరి చర్యలు చేపడుతున్నారు.

భారత పైలట్‌కు అరుదైన గౌరవం

ఒకటి తరువాయి ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన భారత పైలట్ స్మిత్ మచ్చర్ సహా విమాన సిబ్బందికి 'ఆర్డర్ ఆఫ్ జాయెద్ ××, ఫస్ట్ క్లాస్' పురస్కారాన్ని యూఏఈ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ ప్రదానం చేశారు. అక్టోబర్ 27న అబుదాబిలో జరిగిన కార్యక్రమంలో ఈ గౌరవాన్ని అందించారు. సెప్టెంబర్ 30న దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌కు వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానం ఫ్లై1073లో ఈ ఘటన చోటుచేసుకుంది. విమానం గాల్లో ఉండగా 29 ఏళ్ల ఒమన్‌కు చెందిన కో–పైలట్ హమ్మామ్ అల్ హమ్మామీ.. అత్యవసర గొడ్డలితో కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై దాడి చేసినట్లు సమాచారం. విమానాన్ని తన ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. దాడిలో కెప్టెన్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ క్రమంలో విమానం ఒక్క నిమిషం కంటే తక్కువ సమయంలో సుమారు 17 వేల అడుగుల ఎత్తు నుంచి దిగివచ్చినట్లు ది నేషనల్ కథనం పేర్కొంది. తీవ్ర గాయాలున్నప్పటికీ కెప్టెన్ మచ్చర్ కాక్‌పిట్ తలుపు తెరవగలిగారు. తిరుగు ప్రయాణం కోసం అదే విమానంలో ఉన్న మరో పైలట్ యాక్సెస్ కోడ్ సాయంతో కాక్‌పిట్‌లోకి ప్రవేశించారు. క్యాబిన్ సిబ్బంది, పలువురు ప్రయాణికుల సహకారంతో దాడికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మరో పైలట్, ఆయనతో ఉన్న కో–పైలట్ విమాన నియంత్రణను చేపట్టి సౌదీ అరేబియాలోని తబుక్ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. విమానంలో మొత్తం 172 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నట్లు ఫ్లైదుబాయ్ వెల్లడించింది.భారత పైలట్‌కు ప్రత్యేక గుర్తింపు ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన భారత కెప్టెన్ స్మిత్ మచ్చర్‌కు తొలుత తబుక్‌లో చికిత్స అందించారు. అనంతరం ఆయనను అబుదాబిలోని ఆసుపత్రికి తరలించారు. అక్టోబర్ 3న దుబాయ్ యువరాజు షేక్ హమ్దాన్ బిన్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అక్టోబర్ 27న అబుదాబిలో జరిగిన కార్యక్రమంలో యూఏఈ అధ్యక్షుడు మచ్చర్ భుజంపై చేయి వేసి పలకరించిన దృశ్యాలు విడుదలయ్యాయి. విమాన సిబ్బంది చూపిన అప్రమత్తత, వృత్తిపరమైన నైపుణ్యాన్ని యూఏఈ నాయకులు ప్రశంసించారు. ప్రజల ప్రాణాలు, భద్రతను కాపాడటం దేశ అత్యున్నత ప్రాధాన్యాల్లో ఒకటని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూఏఈ ఉపాధ్యక్షుడు, ప్రధానమంత్రి, దుబాయ్ పాలకుడు షేక్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్, దుబాయ్ యువరాజు షేక్ హమ్దాన్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఉగ్రదాడికి కుట్ర చేసినట్లు దర్యాప్తులో వెల్లడి

యూఏఈ అటార్నీ జనరల్ హమద్ సైఫ్ అల్ షంసీ అక్టోబర్ 9న ఈ ఘటనను ఉగ్రవాద చర్యకు ప్రయత్నంగా అభివర్ణించారు. 2001 సెప్టెంబర్ 11 దాడుల నుంచి ప్రేరణ పొంది, ముందస్తు ప్రణాళికతో నిందితుడు పైలట్ వృత్తిని ఎంచుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైందని తెలిపారు. టెల్ అవీవ్‌లోని బెన్ గురియన్ విమానాశ్రయ ప్రయాణికుల టెర్మినల్‌ను విమానంతో ఢీకొట్టి, ఆత్మాహుతి దాడి ద్వారా అత్యధిక ప్రాణనష్టం కలిగించాలనేది నిందితుడి లక్ష్యంగా ఉందని విచారణాధికారులు గుర్తించినట్లు సమాచారం. నిందితుడు తాను ఒంటరిగానే వ్యవహరించినట్లు అంగీకరించినప్పటికీ, ఈ కుట్రకు సంబంధించి ఇతరుల ప్రమేయం ఉందా అనే అంశంతో పాటు అన్ని కోణాల్లో న్యాయపరమైన విచారణ కొనసాగుతోంది.

భారత ప్రధాని ప్రశంసలు.. ఇజ్రాయెల్ నుంచి సత్కారం

భారత ప్రధాని నరేంద్ర మోదీ గతంలో కెప్టెన్ మచ్చర్‌ను 'హీరో'గా అభివర్ణించారు. ఈ ఘటనలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన ఆరుగురు ఇజ్రాయెల్ ప్రయాణికులకు ఆ దేశ అధ్యక్షుడు ఐజాక్ హెర్జాగ్ పౌర ధైర్య పురస్కారాలను అందించారు. కోలుకున్న తర్వాత భారత పైలట్‌కు కూడా అదే గౌరవాన్ని అందజేస్తామని ప్రకటించారు. ఘటన జరిగిన రోజున విమానంలోని ప్రయాణికులను ప్రత్యామ్నాయ ఫ్లైదుబాయ్ విమానంలో తబుక్ నుంచి ఇజ్రాయెల్‌కు తరలించారు.

టాటా గ్రూప్‌ను నాశనం చేస్తున్నారు

ఒకటి తరువాయి వస్తువు కాదు. మీకు ధైర్యం లేదు, మాకుంది. ఈ నేరాలకు న్యాయం జరిగేలా చూస్తాం" అని రాహుల్ తన పోస్టులో పేర్కొన్నారు. టాటా గ్రూప్‌లో కొంతకాలంగా నడుస్తున్న అంతర్గత వివాదం నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఎన్. చంద్రశేఖరన్ పునర్నియామకాన్ని టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ నోయెల్ టాటా సవాలు చేశారు. సెప్టెంబర్ 17న జరిగిన బోర్డు తీర్మానం చెల్లదని, నియామక ప్రక్రియలో నిబంధనలు పాటించలేదని ఆయన అక్టోబర్ 26న రాసిన లేఖలో ఆరోపించారు. ఈ వివాదం కార్పొరేట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, రాహుల్ ఆరోపణలపై బీజేపీ నేత సీఆర్ కేశవన్ స్పందించారు. రాహుల్ గాంధీకి ఆర్థికశాస్త్రంపై అవగాహన లేదని విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి కానుక

ఒకటి తరువాయి దేశవ్యాప్తంగా 1.17 కోట్ల మందికి పైగా ప్రయోజనం చేకూరనుంది. తాజా పెంపు 2026 జూలై 1 నుంచి అమల్లోకి రానుంది. దీని ద్వారా 48.54 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 68.71 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు. పండుగ సీజన్‌లో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు ఆర్థికంగా ఊరటనివ్వనుంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో కేంద్ర ప్రభుత్వం డీఏ, డీఆర్‌ను 2 శాతం పెంచింది. దీంతో ఈ భత్యాలు మూల వేతనం, పెన్షన్‌లో 60 శాతానికి చేరాయి. తాజాగా మరో 3 శాతం పెంపునకు ఆమోదం లభించడంతో డీఏ, డీఆర్ రేట్లు 63 శాతానికి చేరనున్నాయి. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల ప్రభావాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్ అందిస్తోంది. వీటిని సాధారణంగా ఏడాదికి రెండుసార్లు.. జనవరి, జూలై నెలల నుంచి అమలయ్యేలా సవరిస్తుంది. ఉద్యోగుల మూల వేతనంలో కొంత శాతంగా డీఏ చెల్లిస్తుండగా, పెన్షనర్లకు ఇదే తరహాలో డీఆర్ అందిస్తారు. తాజా నిర్ణయం ద్వారా పెరుగుతున్న జీవన వ్యయాలను ఎదుర్కోవడంలో వారికి కొంత వెసులుబాటు కలగనుంది.

ఏపీకి మరో 7 రోజుల పాటు భారీ వర్ష సూచన

ఒకటి తరువాయి

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి తీర ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. ఇప్పటికే ఎడతెరిపి లేకుం డా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తుపాను పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘుట నలు జరగకుండా యంత్రాంగం పూర్తి అప్రమ త్తతతో ఉందని, సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలిపారు. మరోవైపు, రాయలసీమలో రాబోయే నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

క్షేత్ర స్థాయి విధుల్లోనే ఉండాలి : పవన్

ఒకటి తరువాయి ఈ గాలుల విధ్వంసం అధికంగా ఉందని అధికారులు నివేదించారు. భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో అనేక ప్రాంతాల్లో రాకపోకలు, విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయాయని వివరించారు. గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, పోలవరం ఏజెన్సీ ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నట్లు తెలిపారు. ఒక్క తూర్పు గోదావరి జిల్లాలోనే 93 రహదారులు దెబ్బతినగా, 736 చెట్లు నేలకొరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. గాలుల తీవ్రత తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో రోడ్లపై కూలిన చెట్లను తొలగించడం, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం వంటి పనులు తక్షణమే ప్రారంభించామని కలెక్టర్లు తెలిపారు. తీర ప్రాంత గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాల్లో సురక్షితంగా ఉన్నారని, జిల్లాల వారీగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ల ద్వారా సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఉప ముఖ్యమంత్రికి వివరించారు.

PRINTED, PUBLISHED AND OWNED DONDLAVAGU BHAVYA,
ARUNODAYA OFFSET PRINTERS"#33-5-9, PAPAIAH STREET, SEETHARAMPURAM, VIJAYAWADA"PH: 0866-2431422, 9346504777
"E-MAIL: ARUNODAYAVJW@GMAIL.COM . EDITOR DONDLAVAGU BHAVYA. 08562-461571 APTEL/2026/A2902